
ఆంధ్రజ్యోతి



గుంటూరు
జిల్లా వార్తలు

5

ఆదివారం 23 మార్చి 2025



ఆంధ్రజ్యోతి నిర్వహించిన కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా కార్యక్రమంలో డ్రా తీస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఐజీ త్రిపాఠి, డీజీఎం సూదా రామచంద్రరావు , ఎడిషన్ ఇన్‌చార్జి సూర్య దేవర సాంబశివరావు, బ్యూరో ఇన్‌చార్జి గింజుపల్లి భాస్కరరావు



మొదటి బహుమతి విజేతకు ఫోన్‌చేసి మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



డ్రా తీస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 128 మందిని వరించిన బహుమతులు
- డ్రా తీసి విజేతలకు ఫోన్ చేసి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని సర్‘ప్రైజ్’
- తొలి విజేతకు బైకు, రెండో విజేతకు రిఫ్రిజరేటర్, మూడో విజేతకు కలర్ టీవీ
- విశిష్ట అతిథులుగా హాజరైన ఐజీ త్రిపాఠి, హోమియో వైద్యుడు ఓవీ రమణ

ఆంధ్రజ్యోతి.. అదృష్టవంతులు

అట్టహాసంగా కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా

గుంటూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి పత్రిక 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరులో నిర్వహించిన కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రాలో అదృష్టవంతులను బహుమతులు వరించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాతిపదికన గుంటూరులోని వెంగళాయపాలెం యూనిట్ కార్యాలయంలో శనివారం లక్కీ డ్రా పాఠకులు, ఏజెంట్ల సమక్షంలో అట్టహాసంగా జరిగింది. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ప్రముఖ హోమియో వైద్యుడు ఓవీ రమణ విశిష్ట అతిథులుగా హాజరై విజేతలను ఎంపిక చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా చందాదారులు కార్యాలయనికి 25 వేల కూపన్లను పంపారు. వాటి నుంచి తొలి విజేతకు సంబంధించి కూపన్ కేంద్ర మంత్రి పెమ్మసాని తీయగా యడ్లపల్లి గౌరి అనే పాఠకు రాలిని అదృష్టం వరించింది. వెంటనే ఆమె మొబైల్‌కు పెమ్మ సాని ఫోన్ చేసి అమ్మా... మీరు ఆంధ్రజ్యోతి పాఠకులు కదా.. మీకు లక్కీ డ్రాలో బైక్ వచ్చింది అని చెప్పారు. దీంతో ఆమె అమితానందంతో పెమ్మసానికి కృతజ్ఞతలు తెలిపారు. మీరు తొలుత నాకే థాంక్స్ చెప్పాలంటూ సరదాగా పెమ్మసాని సంభాషించారు. ఆ తర్వాత ద్వితీయ బహుమతి కోసం కూపన్ తీయగా సయ్యద్ బీ బిహారీసాహెబ్ విజేత య్యారు. ఆయనకు కూడా కేంద్ర మంత్రి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. మూడో బహుమతి కోసం కూపన్‌ని ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి తీయగా దోరడ్ల సుజాత విజేతగా ఎంపికయ్యారు. కార్యక్రమానికి హాజరైన పాఠకులు, ఏజంట్లు మరో 125 మందికి కన్సోలేషన్ బహు మతులు ఇచ్చేందుకు లక్కీ డ్రా తీశారు.

విజేతలు వీరే..
- **మోటార్ బైక్:** యడ్లపల్లి గౌరి, 6-19, కోస్టల్ బ్యాంకు దగ్గర, తక్కెళ్ళపాడు, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా.
- **185 లీటర్ల రిఫ్రిజిరేటర్:** బిహారీసాహెబ్, 5-17/2, మెయిన్‌రోడ్డు, పిన్నెల్లి, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
- **32 అంగుళాల కలర్ టీవీ:** దోరడ్ల సుజాత, బృందావనం అపార్ట్‌మెంట్(303), నారాయణపురం, 2వ లైన్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.

త్వరలో బహుమతుల పంపిణీ

విజేతలు 128 మందికి త్వరలోనే బహుమతులను అందజేస్తామని ఆంధ్రజ్యోతి డీజీఎం సూదా రామచంద్రరావు తెలిపారు. త్వరలో ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాల పాఠకులకు జరగబోయే డ్రాలో బంపర్ బహుమతులుగా రెండు మారుతి స్విఫ్ట్ కార్లకు విజేతలు ఎంపిక జరుగుతుందన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆంధ్రజ్యోతి పాఠకులకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. పాఠకులు పత్రిక చందాదారులైనందుకు కృతజ్ఞతగా సుమారు రూ.కోటి విలువ చేసే బహుమతులను ఈ లక్కీడిప్ ద్వారా ఇస్తుండటం అభినందనీయంవంన్నారు. విజేతలకు, ఆంధ్రజ్యోతి పాఠకులకు పెమ్మసానితో పాటు ఐజీ త్రిపాఠి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి గుంటూరు ఎడిషన్ ఇన్‌చార్జి సూర్యదేవర సాంబశివరావు, బ్యూరో ఇన్‌చార్జి గింజుపల్లి భాస్కరరావు, ఆంధ్రజ్యోతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శక్తి యాప్‌తో.. మహిళల సంరక్షణ

- అవగాహనకు ఎనిమిది శక్తి బృందాలు
- బృందాల ప్రారంభోత్సవంలో ఎస్పీ సతీష్‌కుమార్


గుంటూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మహిళలు, చిన్నారుల సంరక్షణకు ప్రభుత్వం ‘శక్తి యాప్’ను రూపొందించిందని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. శక్తి యాప్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎనిమిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఆయా బృందాలను శనివారం పోలీస్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శక్తియాప్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శక్తి యాప్ సేవలను మహిళలు, చిన్నారులకు అందించేందుకు ఎస్ఐ స్థాయి అధికారితో ఆరుగురు ఉండేటట్లు 8 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో పోలీస్ సబ్ డివిజన్‌కి ఒక్కో బృందం, మహిళా పోలీస్‌స్టేషన్‌కు రెండు బృందాలను కేటాయించామన్నారు. ఈ బృందాలను మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ సుబ్బారావు, సీఐ నారాయణ పర్యవేక్షిస్తూ, దిశా నిర్దేశం చేస్తారన్నారు. ఈ శక్తి పోలీస్ బృందాలు పాఠశాలలు, కళాశాలల వద్ద గస్తీ నిర్వహిస్తూ ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాయన్నారు. వేధింపులు, బెదిరింపులు, గృహహింస, అత్యాచారం, లైంగిక దాడులు, మానవ అక్రమ రవాణా, బలవంతపు వివాహాలు, బాల్య వివాహాలు, అపహరణలు, ఫొటో మార్ఫింగ్‌ల పరిష్కారిస్తామన్నారు. శక్తి యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని సేవలను పొందవచ్చన్నారు. ఆపద సమయాల్లో పోలీసుల సహాయాన్ని కోరడానికి, దగ్గర్లో ఉన్న పోలీస్‌స్టేషన్ల వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ప్రమాద, అత్యవసర సమయాలలో యాప్ నుంచి ఫోన్ ద్వారానే ఫిర్యాదు చేసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఏఆర్) హనుమంతు, డీఎస్పీలు సుబ్బారావు, అబ్దుల్ అజీజ్, కే.అరవింద్, భానోదయ, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



శక్తి బృందాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

రేషన్ అక్రమాలకు.. ఇక చెక్

- ఈకేవైసీ తప్పనిసరి.. నెలాఖరు వరకు గడువు
- చేయించుకోకుంటే కార్డు దారులకు సరుకుల నిలిపివేత



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

రేషన్ పంపిణీలో అక్రమాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. అవకతవకలు నివారించేందుకు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో కార్డుదారులందరూ ఈకేవైసీ చేసుకోవాలని సూచించింది. ఈకేవైసీ చేయించుకోకుంటే కార్డుదారులకు రేషన్ నిలిచిపోయే అవకాశం ఉందని సంబంధిత అధికారులు అంటున్నారు. ఈకేవైసీకి నెలాఖరు వరకు ప్రభుత్వం గడువు ఇచ్చింది. రెండు నెలలుగా ఈకేవైసీ నమోదు జరుగుతున్నా చాలా మంది కార్డుదారులు ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోలేదు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 17,00,953 కార్డులు ఉన్నాయి. కార్డుదారులు చాలామంది జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. వీరు నెలల తరబడి గ్రామాలకు రావడంలేదు. ఇలాంటి వారి పేర్లు కార్డులో తొలగించకుండా ఉండాలంటే ఈకేవైసీ చేయించుకోవాలి. ఇటువంటి వారు స్థానికంగానే కాకుండా రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో ఉన్నా అక్కడి మీ సేవ, చౌకధరల దుకాణం, ఆధార్ కేంద్రాల్లో ఈకేవైసీ చేయించుకునే వెసులుబాటును కల్పించారు. అయితే ఈ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన లేదు. దీంతో ఈకేవైసీకి కార్డుదారులు పెద్దగా ముందుకు రాలేదు. ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఈకేవైపీ చేయించుకోకపోవడంతో నమోదు ప్రక్రియలో పెండింగ్ సంఖ్య ఎక్కువుగా ఉందని అధికారులు చెబుతున్నారు.

డీలర్లపై బాధ్యత..

రేషన్‌కార్డులోని సభ్యులందరూ ఈకేవైసీ చేయించుకునేలా డీలర్లు వారిళ్ల వద్దకు వెళ్లి వారికి అవగాహన కల్పించి నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. సచివాలయాల పరిధిలో క్లస్టర్ల వారీగా ఈకేవైసీ పెండింగ్ జాబితాను అధికారులు డీలర్లకు అందజేశారు. కార్డు దారులందరికీ ఈకేవైసీ చేయించాలని డీలర్లకు రెవెన్యూ శాఖ బాధ్యతలు అప్పగించింది. ఈ నెలాఖరులోగా ఈకేవైసీని నూరు శాతం పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. రేషన్ డీలర్లు, తహసీల్దార్లు, డీఎస్‌వోలు లాగిన్లలో ఈకేవైసీ వివరాలు అందుబాటులో ఉంచారు. గ్రామ, వార్డు సచివాలయాల మొబైల్ యాప్, రేషన్ షాపులోని ఈ-పోస్ పరికరాల ద్వారా ఈకేవైసీ అప్‌డేట్ చేసుకునే సౌకర్యం కల్పించారు. ఐదేళ్ల లోపు పిల్లలు మినహా కార్డులోని సభ్యులందరూ ఈకేవైసీ చేసుకోవాలని అధి కారులు సూచిస్తున్నారు. లేకపోతే కార్డుదారులకు భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. కార్డుల్లోని సభ్యులు ఈకేవైసీ చేయించుకోకుంటే సంబంధిత సభ్యుడి పేరు కార్డులో ఉండదని అధికారులు చెబుతు న్నారు. ఈకేవైసీ చేయించుకుని వారికి భవిష్యత్‌లో రేషన్ అందే పరిస్థితి ఉండదంటున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం కొత్త కార్డుల మంజూరుతోపాటు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు అవకాశం ఇవ్వనున్నది. ప్రభుత్వ పథకాలకు సంబంధించి కార్డు ఆధారంగా లబ్ధి చేకూరేందుకు ఈకేవైసీ ఉపయోగపడ నున్నది. ఈ పరిస్థితుల్లో కార్డు దారులు డీలర్ల వద్దకు వెళ్లి ఈకేవైసీ నమోదును పరిశీలించుకోవాల్సి ఉంది. ఈకేవైసీ కాకుంటే తప్పనిసరి గా ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలి.

రేపు నగరంలో నీటి సరఫరా బంద్

గుంటూరు కార్పొరేషన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలో సోమవారం పలు ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌ఎల్‌ఆర్ ప్రాంగణం నుంచి ఏటిఅగ్రహారం రిజర్వాయర్‌కు నీరు సరఫరా చేసే పంపింగ్ మెయిన్‌లైన్‌పై స్లూయిజ్ వాల్వ్ మారుస్తున్నామన్నారు. ఈ కారణంగా రిజర్వాయర్లకు, గృహాలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఏటిఅగ్రహారం, హౌసింగ్ బోర్డు, గుజ్జనగుండ్ల, స్తంభాలగరువు, వికాస్‌నగర్ రిజర్వాయర్ల పరిధి, స్వర్ణభారతినగర్ ప్రాంతంలోని గృహాలకు నీటి సరఫరా జరగదన్నారు. మంగళవారం ఉదయం నుంచి యథావిధిగా నీటి సరఫరా జరుగుతుందన్నారు.

మంగళగిరిలో.. అభివృద్ధి పరుగులు

- రూ.2 వేల కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు
- స్వచ్ఛ మంగళగిరే లక్ష్యంగా లోకేశ్ అడుగులు

8



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల దృశ్యం (పాత చిత్రం)

రాజధానిలో ఉగాది సంబరాలు

- వెలగపూడి అసెంబ్లీ ప్రాంతం పరిశీలన
- ప్రధాని మోదీ కార్యక్రమం కూడా ఇక్కడే

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6.24 (ఆదివారం సాయంత్రం) సహరి : 4.53 (సోమవారం ఉదయం)

తుళ్లూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో ఈ నెల 30న ఉగాది సంబరాలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వెలగపూడిలోని సచివాలయం వెనుక ప్రదేశాన్ని అధికారులు శనివారం పరిశీలించారు. ఈ-6, ఎన్-9 రోడ్డు జంక్షన్‌లోని ప్రదేశంలో సంబరాల ఏర్పాటుకు పరిశీలించారు. ఉగాది కార్యక్రమంలో భాగంగా ప్రజలు దాతలు ప్రభుత్వ భాగస్వామ్య(పీ4) కార్యక్రమం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్నారు. ఈ క్రమంలో ఆ ప్రదేశాన్ని జిల్లా ప్రత్యేక అధికారి, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవతేజ, ఆర్డీవో శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ ప్రాంగణంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో కన్నబాబు చర్చించారు. ఏప్రిల్ మూడో వారంలో ఇదే ప్రదేశంలో ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమం ఉంటుందన్న ఉద్దేశంతో 250 ఎకరాలను సిద్ధం చేస్తున్నారు.



వెలగపూడి సచివాలయం వెనుక ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, ఐజీ త్రిపాఠి, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్ తదితరులు

భయాన్ని వీడి లక్ష్యాలను సాధించాలి

- కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని
- ముగిసిన 'చలపతి మహోత్సవ్'



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, హీరాలాల్ సమారియా

తాడికొండ(మోతడక) మార్చి 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు భయాన్ని వీడి లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. చలపతి విద్యాసంస్థలు స్థాపించి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాలుగు రోజుల నుంచి జరుగుతున్న చలపతి మహోత్సవ్ ముగింపు వేడుకలు శనివారం మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాలల వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయం నీ కలలను మింగేస్తుంది.. బద్ధకం నీ లక్ష్యాలను చంపేస్తుంది... అనుమానం నీ నమ్మకాన్ని నాశనం చేస్తుంది... నమ్మిన విషయాన్ని భయపడకుండా అమలు చేసిన వ్యక్తి వ్యవస్థగా మారగలడని పేర్కొన్నారు. ఆరోజుల్లో మాకు గాని, నాకంటే పెద్దవారికి గాని ఇప్పుడు ఉన్నంత విషయ పరిజ్ఞానం లేదన్నారు. సమాజం గురించి చెప్పే వాళ్ల లేరన్నారు. కానీ ఇప్పటి విద్యార్థులకు ఎక్కడ లేనటువంటి టూల్స్ యాక్సెస్ అందు బాటులో ఉన్నాయని తెలిపారు. వైవీ ఆంజనేయులు బిల్డింగ్స్ నిర్మించలేదని.. తనకున్న విజ్ఞానంతో బిల్డర్లను తయారు చేశారన్నారు. విద్యార్థులు తలుచుకుంటే ఒక మహాత్మా గాంధీ, ఒక నరేంద్ర మోడీ అలాగే నారా చంద్రబాబునాయుడు కూడా కావచ్చునని తెలిపారు. గ్రోత్ మైండ్ సెట్ అంటే మనతో పాటు మన చుట్టూ ఉన్నవాళ్ల కూడా విజయవంతులు అయినప్పుడే అని అన్నారు. ఏ విషయంపైనైనా సరే ఇతరులపై ఆధారపడవద్దు అని చెప్పారు. విద్యార్థులు పాజిటివ్ ఎనర్జీని పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, కేంద్ర ప్రభుత్వ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ హీరాలాల్ సమారియా, విశ్రాంత డీజీపీ ఎం. మాలకొండయ్య, చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు, బీజేపీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ పాతూరి నాగభూషణం, చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరి వై సుజిత్‌కుమార్, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువ వైద్యుడు మృతి

పెళ్లి జరిగిన 9 రోజులకే ఘటన



భార్య లావణ్యతో డాక్టర్ శివాచారి (ఫైల్)

పెదకాకాని, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కాళ్ల పారాణి ఆరక ముందే ఒక యువ వైద్యుడు మృతి చెందాడు..... కోటి ఆశలతో కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన ఆ యువ వైద్యుడు మృత్యువాత పడ్డాడు.... వివరాల్లో కెళ్తే ఒంగోలు నగరానికి చెందిన శివాచారి(32) అనే యువకుడు డాక్టర్‌గా పీజీ చదువుకుని పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలోని ఆస్పత్రికి వైద్యులుగా వచ్చారు. గుంటూరులో నివాసం ఉంటూ గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తూ ఎందరో పేదలకు వైద్య సేవలు అందించి రోగుల మనసులు దోచుకున్నాడు. కుటుంబ పెద్దలు లావణ్య అనే వైద్యురాలితో ఈనెల 13న ఒంగోలులో ఘనంగా వివాహం జరిపించారు. కొత్త భాగస్వామితో జీవితాన్ని ప్రారంభించిన డాక్టర్ శివాచారి రెండు రోజుల క్రితం అర్ధరాత్రి అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతనిని వైద్య చికిత్స కోసం విజయవాడలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. హార్ట్ స్ట్రోక్ రావడంతో గుండెకు ఆపరేషన్ చేశారు.. అయినా ఆయన కోలుకోలేకపోయారు. ఆపరేషన్ జరిగిన కొన్ని గంటలకే మృతి చెందాడు. పెళ్లి జరిగిన కొద్ది రోజుల్లోనే శివాచారి మృతి చెందటం రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది.

ముగిసిన విజ్ఞాన్ నిరులోత్సవ్

- క్రీడా, సాంస్కృతిక,కళారంగాల్లో సత్తాచాటిన యువత

గుంటూరు(విద్య),మార్చి 22 (ఆంధ్రజ్యోతి): యువత ఏదైనా పనిని ప్రారంభించే ముందు మీకు నచ్చితేనే చేయాలని, సినీ నటుడు, వ్యాఖ్యాత, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు అన్నారు. పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ లావు రత్తయ్య చిత్రంలో ప్రదీప్ మాచిరాజు తదితరులు

కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న విజ్ఞాన్ నిరూలోత్సవ్ ముగింపు వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ యువత జీవితంలో ఏం సాధించాలన్నా ధైర్యం, ఆత్మస్థైర్యం ఉండాలి. అవి ఉంటేనే విజయం మీ సొంతమవుతుందన్నారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన కాడెన్స్ ఇన్వెకాస్ డైరెక్టర్ నల్లపనేని మాధురి మాట్లాడుతూ సాంకేతికత నిరంతరం మారిపోతుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఫైటింగ్ స్పిరిట్, ఫ్లెక్సిబుల్ మైండ్‌సెట్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ఉండాలన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడు లెర్నింగ్ ప్రక్రియను ఆపకూడదన్నారు. విద్యార్థులు ఏదైనా పనికి ఎక్కువ సమయాన్ని కేటాయించే బదులు.. అదే పనిని ఇష్టంగా, అభిరుచితో చేయాలన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య ప్రసంగిస్తూ వినూత్న ఆలోచనలకు కాసింత క్రియేటివిటీ, టెక్నాలజీను జోడించి ఉపయోగించుకుంటే జీవితంలో విద్యార్థులు ముందుకు దూసుకెళ్లి పోవచ్చని అన్నారు. ఇలాంటి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా ఎలా పనిచేయాలనే విషయాలు తెలుస్తాయన్నారు. జాతీయ స్థాయి విజ్ఞాన్ నిరులోత్సవ్‌లో భాగంగా మొత్తం 45 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను, సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో సినిమా హీరోయిన్ దీపిక పిల్లి, ఎస్‌బీఐ మేనేజర్ కే ప్రియాంక, నిరుల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

ఏపీ వైద్య, ఆరోగ్య ప్రత్యేక చీఫ్ సెక్రటరి ఎంటీ కృష్ణబాబు

సిబార్ ఆధ్వర్యంలో ముగిసిన జాతీయ దంత వైద్య సదస్సు

పెదకాకాని, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): తక్కెళ్ళపాడులోని సిబార్ దంత వైద్య కళాశాల, డిపార్ట్మెంట్ ఆఫ్ ఓరల్ మెడిసిన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని వెన్యు కన్వెన్షన్ సెంటర్ నందు జాతీయ ట్రిపుల్ ఓ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. రెండు రోజుల నుంచి జరుగుతున్న సదస్సు శనివారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వైద, ఆరోగ్య స్పెషల్ చీఫ్ సెక్రటరి మువ్వ తిరుమల కృష్ణబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ సిబార్ దంత వైద్య కళాశాల జాతీయ సదస్సును ఆంధ్రప్రదేశ్లో నిర్వహిస్తున్నందుకు అభినందనీయమన్నారు. ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓరల్ మెడిసిన్, ఓరల్ పెథాలజీ, సర్జరీకి డిపార్ట్మెంట్లు సంయుక్తంగా నోటి క్యాన్సర్ నివారణలో కృషి చేయాలని పిలుపునిచ్చారు.



విజయవాడలో జరిగిన జాతీయ దంత వైద్య సదస్సులో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య ప్రత్యేక చీఫ్ సెక్రటరి ఎంటీ కృష్ణబాబు, డాక్టర్ కృష్ణప్రసాద్ తదితరులు

సదస్సులో దేశ నలుమూలల నుంచి 500 మంది ఓరల్ మెడిసిన్, ఓరల్ పెథాలజీ, ఓరల్ సర్జరీ నిపుణులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. వరల్డ్ క్యాన్సర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఓరల్ మెడిసిన్, రేడియాలజీ, ఓరల్ సర్జరీ రంగాలకు చెందిన ప్రముఖ వైద్యులు, శాస్త్రవేత్తలు వక్తలుగా పాల్గొని, వారి అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ఓరల్ పెథాలజీ సెక్రటరి డాక్టర్ కే రంగనాథన్, ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ రవి కిరణ్, ఇండియన్ అకాడమీ ఆఫ్ ఓరల్ మెడిసిన్, రేడియాలజీ అధ్యక్షులు డాక్టర్ శ్రీకృష్ణ, కార్యదర్శి డాక్టర్ శివప్రసాద్, ట్రెజరర్ డాక్టర్ అవినాష్ తేజస్వి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ సమత, ట్రెజరర్ డాక్టర్ సేతు మంజూషా, సైంటిఫిక్ ఛైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు నాయక్, సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎల్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను వివరిస్తున్న వైనం



ద్విచక్ర వాహనంపై ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయుడు వెంకయ్య

తెనాలి అర్బన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల కోసం ఓ ఉపాధ్యాయుడు వినూత్న ప్రచారం చేపట్టారు. పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు వివరిస్తూ ద్విచక్ర వాహనంపై మైకు పెట్టి వీధి వీధి తిరుగుతున్నారు. రూరల్ మండలం సంగం జాగర్లమూడిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు బట్టు వెంకయ్య చుండూరు మండలం వేటపాలెం స్కూల్‌లో సోషల్ టీచర్‌గా పని చేస్తున్నారు. తన ద్విచక్ర వాహనంపై మైకు ఏర్పాటు చేసి ప్రభుత్వం కల్పిస్తున్న 26 సదుపాయాలను రికార్డు చేసి ప్రతిరోజూ పాఠశాల పూర్తయ్యాక గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రచారం చేస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సౌకర్యాలు, తాజాగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను, తల్లికి వందనంలో ప్రతి విద్యార్థికి సాయం, వంటి పలు అంశాలను ప్రచారంలో వివరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఆదరణ పెంచేందుకు కృషి చేస్తున్న ఆయనను పలువురు అభినందిస్తున్నారు.

కృష్ణానదిలో పడి యువకుడు మృతి

అచ్చంపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఓర్వకల్లు గ్రామానికి చెందిన కోట రా కుమార్(23) కృష్ణానదిలో పడి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. రాకుమార్ తన స్నేహితులు మరో ఐదుగురితో కలసి సరదాగా నదిలో ఈతకు వెళ్ళారు. రా కుమార్ కృష్ణా నదిలో లోతు ఉన్న వైపు వెళ్ళి ప్రమాద వశాత్తు మునిగి పోయాడు. బంధువులు అచ్చంపేటలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు నిర్ధారించారు.

ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొని వృద్ధుడు మృతి

మాచవరం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డు వెంబడి ఉన్న చెట్టుకు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఉన్నాయి. గంగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన బుడ్డ శివ రామయ్య(65) ద్విచక్ర వాహనంపై పిడుగురాళ్ళ వెళ్ళి తిరిగి వస్తున్న సమయంలో కళ్ళు తిరిగి ద్విచక్ర వాహనం రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొనటంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి బంధువులకు సమాచారం అందించారు.

రాకేష్ గాంధీకి 14 రోజుల రిమాండ్

కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరు పరిచిన పోలీసులు

చిలకలూరిపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియా పోస్టింగ్ కేసులో అరెస్టు అయిన చిలకలూరిపేట వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జి దొడ్డా రాకేష్ గాంధీని చిలకలూరిపేట అర్బన్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని శనివారం ప్రశ్నించారు. అతడి వద్ద నుంచి కేసుకు సంబంధించిన పలు వివరాలను సేకరించారు. న్యాయస్థానం అనుమతితో పోలీసులు రాకేష్ గాంధీని శ్రీకాకుళం సబ్ జైలు నుంచి శుక్రవారం రాత్రి ఇక్కడకు తీసుకువచ్చారు. న్యాయస్థానం అనుమతినిచ్చిన గడువు ముగియడంతో రాకేష్ గాంధీని చిలకలూరిపేట న్యాయస్థానంలో శనివారం రాత్రి హాజరు పరిచారు. అనంతరం అతడికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీనితో అతడిని నరసరావుపేట సబ్ జైలుకు పోలీసులు తరలించారు. రాకేష్ గాంధీపై వేరువేరు చోట్ల మొత్తం 16 కేసులు ఉన్నట్లు సమాచారం.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శనివారం నాటికి 519.80 అడుగులు ఉంది. ఇది 148.91 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 7033 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7190 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 16,023 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ ఇన్‌ఫ్లో వాటర్‌గా 3405 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	109, 117, 128
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

గుంటూరు సిటీ వార్తలు

• గుంటూరు తూర్పు • పశ్చిమ



కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసానితో పౌర సంస్థల నాయకులు

పెమ్మసానితో పౌర సంస్థల ప్రతినిధుల చర్చలు

గుంటూరు కార్పొరేషన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : నగర అభివృద్ధికి శంకర్ విలాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఎంతగానో తోడ్పడుతుందని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ని నగరంలోని పౌర సంస్థల ప్రతినిధులు అన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షుడు పి.మల్లికార్జునరావు, ప్రముఖ విద్యావేత్త మాస్టర్ మైండ్స్ వ్యవస్థాపకుడు ఎం.ఎస్.ఎన్. మోహన్, నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయరెడ్డి, ప్రముఖ ఆర్కిటెక్ ఇంజనీర్ కుటుంబరావులతో కలిసి శంకర్ విలాస్ ఫ్లైఓవర్ నూతన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టుపై చర్చించారు. అరండల్‌పేట, బ్రాడీపేట 4వ లైన్ బ్రిడ్జి కింద 60 అడుగుల రహదారి, బ్రాడీపేట, అరండల్‌పేట 5వ లైన్‌ల వద్ద 45 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మిస్తామని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రావు హామీ ఇచ్చారు. గవర్నమెంట్ ఆసుపత్రి ఎదురు పిల్లర్ల మధ్య అడ్డుగోడ లేకుండా పూర్తిగా రాకపోకలకు అవకాశం ఉండే విధంగా కృషి చేస్తామని డాక్టర్ పెమ్మసాని తెలిపారు. ఈ సమావేశంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలి

గుంటూరు(తూర్పు), మార్చి 22(ఆంధ్రజ్యోతి) : జాతీయ కార్పొరేషన్‌ల ద్వారా సబ్సిడీ రుణాలను రాష్ట్రానికి నిధులు మంజూరు చేయించి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నిరుద్యోగ యువత ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాలని టీడీపీ నాయకుడు కొర్రపాటి సురేష్ అన్నారు. ఈ మేరకు శనివారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఆయన వినతి పత్రం అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ గత వైసీపీ 5 ఏళ్ల పాలనలో సబ్సిడీ రుణాలు మంజూరు చేయకుండా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఆర్థికంగా అణిచివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో జాతీయ కార్పొరేషన్‌ల ద్వారా ఏపీకి నిధులు మంజూరు చేయించేలా కృషి చేయాలని పెమ్మసానికి విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదు : డీఆర్‌ఎం

గుంటూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రైల్వే ఉద్యోగులు ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదని గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ ఎం రామకృష్ణ సూచించారు. శనివారం నగరంలోని డివిజనల్ రైల్వే ఆస్పత్రిలో లలిత సూపర్ స్పెషాలిటీ, ఆస్టర్ రమేష్, సాయిభాస్కర్, శంకర్ కంటి తదితర రిఫరల్ ఆస్పత్రుల ద్వారా ప్రత్యేక వైద్యులతో ప్రివెంటివ్ మెడికల్ చెకప్ క్యాంపుని నిర్వహించారు. గుండె, ఎముకలు, కంటితో పాటు అనేక రకాల వైద్య పరీక్షలను ఈ సందర్భంగా రైల్వే అధికారులు, సిబ్బందికి నిర్వహించారు. డీఆర్‌ఎం మాట్లాడుతూ ప్రతి రోజు గంట పాటు క్రమం తప్పకుండా నడక/ పరుగు/సైక్లింగ్ చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం కే.సైమన్, సీనియర్ అధికారులు సూర్యనారాయణ, కమలాకర్‌బాబు, బాలాజీ నాయక్, సీఎంఎస్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసులు, సీడీఎంవో డాక్టర్ ప్రియాంక, డీఎంవో డాక్టర్ వీ సింధూ, ఏడీఎంవో డాక్టర్ పీ మౌనిక పాల్గొన్నారు.



రైల్వే ఆస్పత్రిలో జరిగిన వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌ఎం రామకృష్ణ

అవయవదానంపై విస్తృతస్థాయి ప్రచారం అవసరం

గుంటూరు(తూర్పు), మార్చి 22(ఆంధ్రజ్యోతి): అవయవ, దేహదానంపై ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు విస్తృత ప్రచారం కల్పించాలని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ తాత సేవకుమార్ అన్నారు. ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేట ఎస్‌హెచ్‌వో సమావేశ మందిరంలో కళ్ళు, అవయవ దేహదానం ఆవశ్యకతపై వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రజలతో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు బి.కైలాస్‌నాథ్, స్వచ్ఛంద సేవకుడు వల్లూరి సదాశివరావు మాట్లాడుతూ అవయవదానంపై అన్ని విద్యాసంస్థల్లో, బహిరంగ వేదికల ద్వారా పూర్తి స్థాయిలో చైతన్యం కలిగించేందుకు, ప్రజా ఉద్యమంగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల శంకర నేత్రాలయానికి తన భార్య జానకి మరణానంతరం నేత్రాలను దానం చేసిన చింతలపాటి శంకరశాస్త్రికి సత్కారం చేశారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు మేదూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కందిమళ్ల శివప్రసాద్, టీవీ కృష్ణమూర్తి, సాగర్, సెర్ఫ్ సంస్థ హనుమప్రసాద్, మండవ శ్యాంసుందర్, డాక్టర్ టీవీ రత్నరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో వైషమ్యాలు సృష్టిస్తోన్న కేంద్ర ప్రభుత్వం

● జేసీకి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

గుంటూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ప్రజల్లో మతాల పేరుతో వైషమ్యాలు సృష్టించేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పెద్దలు కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ పాలక్‌వర్మ ఆరోపించారు. రాష్ట్ర ఇన్‌చార్జ్ బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా గుంటూరు రాజీవ్‌గాంధీభవన్‌కు విచ్చేసిన ఆమెకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకా విజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు షేక్ మస్తాన్‌వలి, లింగంశెట్టి ఈశ్వరరావు ఇతర నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌కు వెళ్లి ఇటీవల పార్లమెంటులో కేంద్ర మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయటం రాజ్యాంగాన్ని అవమానపరచటమేనని, వెంటనే ఆయన్ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యేలు మస్తాన్‌వలి, లింగంశెట్టి పార్టీ నాయకులతో కలిసి ఆమె జేసీ భార్గవ్‌తేజకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాలక్‌వర్మ మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించటమంటే యావత్తు భారతజాతిని హేళన చేయటమేనన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇన్‌చార్జి బిక్షా సునీల్, గడ్డం పాల్ విజయకుమార్, మదన మోహన్ రెడ్డి, డాక్టర్ రాచకొండ జాన్‌బాబు, కట్టా జవహర్‌బాబు, ఇంతియాజ్, గాధి నాగేశ్వరరావు, డాక్టర్ సాంబశివుడు, షైక్ సలీం తదితరులున్నారు.



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు పాలక్‌వర్మ, మస్తాన్‌వలి, లింగంశెట్టి తదితరులు

ఆఫ్‌లైన్ ద్వారానే ఎయిడెడ్ పోస్టులు భర్తీ చేయాలి

● పీఆర్‌ఎస్‌ఎంఎ రాష్ట్ర నాయకుల విజ్ఞప్తి

గుంటూరు(విద్య), మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఎయిడెడ్ పోస్టుల భర్తీ ఆఫ్‌లైన్ ద్వారానే నిర్వహించాలని ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.ప్రభాకరరావు, కె.రవిచంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు డీఈవో సివి రేణుకకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఎయిడెడ్ పోస్టుల భర్తీకోసం ప్రభుత్వం జీవోనం 1 విడుదల చేసిందని, అయితే నిబంధనలకు విరుద్ధంగా జీవోనం 43 విడుదల చేసి కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో చల్లగుండ్లలోని రాజీవ్‌గాంధీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల(ఫిజికల్లీహ్యాండీక్యాప్డ్) పోస్టులు భర్తీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

క్లీన్ గుంటూరు సాధనకు కృషి చేస్తాం

● కమిషనర్ పులి శ్రీనివాసులు



ప్రసంగిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు, పక్కన ఇతర అధికారులు

గుంటూరు కార్పొరేషన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర నినాదం స్ఫూర్తితో అక్టోబరు 2 నాటికి క్లీన్-గ్రీన్ గుంటూరు సాధనకు ప్రజల సహకారం, భాగస్వామ్యంతో కృషి చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో రూఫ్ గార్డెనింగ్, హోం కంపోస్ట్ తయారీపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో హోం కంపోస్ట్ తయారీ తద్వారా కిచెన్, రూఫ్ గార్డెన్లను ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యానవన శాఖ డీడీ రవీంద్రబాబు మాట్లాడుతూ, రసాయనాలు, పురుగు మందులు వినియోగించకుండా పండించే పంటలకు ఉద్యావన శాఖ ప్రోత్సాహం అందిస్తుందన్నారు. తొలుత ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటి సద్వినియోగంపై ఐటీసీ ఎమ్మెస్కే రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీహెచ్ శ్రీనివాసరావు, ఉపా సెల్ పీవో రామారావు, గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఎకాలజీ ప్రొటెక్షన్ సర్వీసెస్ ఫౌండర్ చెలికాని సీతారామయ్య, ప్రభుత్వ మహిళా కాలేజి బోటనీ హెచ్‌ఓడి సంతోషి కుమారి, గ్రీన్ కార్పొరేషన్ కన్సల్టెంట్ శివప్రసాద్, మిద్దె తోటల గ్రూప్ అడ్మిన్ కృష్ణకుమారి, ఐటీసీ ఎంఎస్కే నారాయణ, గ్రీన్ కోర్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమర్షియల్ సంస్థలు డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలి

నగర పరిధిలో కమర్షియల్ సంస్థలు తప్పనిసరిగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకొని, వ్యర్థాలను ఆయా సేకరణ ఏజన్సీలు లేదా నగరపాలక సంస్థ ప్రజారోగ్య వాహనాలకు అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం కమిషనర్ పట్టాభిపురం, స్తంభాలగరువు, శ్యామలనగర్, సాయి నగర్, బంజారా నాయక్ కాలనీ, ఎస్టీఓ కాలనీ, వెంకటరామణ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో డీఈఈ రమేష్ బాబు, ఏసీపీ వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ సోమశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్ దేవరపల్లి ప్రసాద్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు. మిర్చి యార్డు దగ్గరలోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించి, ప్రజలతో మాట్లాడి, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. తాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

కార్మికుల కుటుంబాలకు అండగా జీఎంసీ

కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ అండగా ఉంటుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల మరణించిన ఇంజినీరింగ్ విభాగ ఔట్ సోర్సింగ్ కార్మికుడు సీహెచ్ రోశయ్య కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా రూ.2 లక్షలు, మట్టి ఖర్చుల కింద రూ.15 వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు శనివారం కౌన్సిల్ సమావేశ మందిరంలో కమిషనర్ అందించారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారధి

మంచినీటి వనరులను పరిరక్షించుకోవాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్థసారథి

గుంటూరు(తూర్పు), మార్చి 22(ఆంధ్రజ్యోతి): నదులను, కాల్వలను, మంచినీటి వనరులను కాపాడుకోవాలని, తాగునీటిని వృథా చేయవద్దని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్థసారథి అన్నారు. వరల్డ్ వాటర్ డే పురస్కరించుకుని జిల్లా కోర్టు కాంప్లెక్స్ కార్యాలయంలో శనివారం డీఎల్‌ఎస్‌ఏ డిస్ట్రిక్ కోర్టు, కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో గ్లేసియర్లు, నీటి వనురుల పరిరక్షణ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భావితరాలకు నీటి వనరులు పుష్కలంగా లభించే విధంగా చూడటం తమ బాధ్యతగా గుర్తించాలని అన్నారు. పర్యావరణ ఇంజనీరు ఎండీ నజీనా బేగం మాట్లాడుతూ ఈ సదస్సుతో నీటి వనరులపై ప్రభావం, వాటి సంరక్షణకు కావల్సిన చర్యలు గురించి అవగాహన పెంచడమే లక్ష్యమని అన్నారు. అనంతరం నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పురస్కారాల్లో సీతారామయ్య హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు కార్పొరేషన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మయూరి ఆర్ట్స్ వారు ఈ నెల 15న ఎన్టీఆర్‌స్టేడియం, పీఎస్‌ఆర్ తెలుగు యూనివర్సిటీ, హైదరాబాద్‌లో నిర్వహించిన ఉగాది పురస్కారాలు 2025 పాటల పోటీలలో శ్రీపాటిబండ్ల సీతారామయ్య(సీబీఎస్‌ఈ) హైస్కూల్ విద్యార్థులు ఎం. లలిత్ సాయి (6వ తరగతి) ఎం.నేహాసాయి (4వ తరగతి) పాల్గొని ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిందని పాఠశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ తెలిపారు. విష్ణువర్ధన్ మాట్లాడుతూ చిన్న వయసు నుండే విద్యార్థులలో ప్రతిభను గుర్తించి అనేక పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ లేళ్ళ కృష్ణవేణి, ప్రిన్సిపల్ జంపని పద్మజ, ప్రైమరీ ప్రిన్సిపాల్ కర్లపూడి పార్వతిదేవి, కోఆర్డినేటర్స్ దోసకాయల దుర్గా శ్యామ్, తిరువీధుల శ్రీదేవి పాల్గొన్నారు.

తొలిసారిగా...బెంటాల్ డీ బ్రాంచింగ్ శస్త్రచికిత్స

● రోగికి కృత్రిమ గుండె కవాటాల అమరిక

గుంటూరు మెడికల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): గుండెకు రక్త సరఫరా చేసే ప్రధాన రక్తనాళం బృహద్ధమనిపై ఏర్పడిన ఎన్యూరిజమ్‌తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న హృద్రోగికి అరుదైన బెంటాల్ డీ బ్రాంచింగ్ సర్జరీతో వైద్యులు ప్రాణాలు నిలిపారు. వివరాల్లోకి వెడితే... ప్రత్తిపాడుకు చెందిన సురేష్ (34) ఇటీవల ఛాతి నొప్పితో కళ్లు తిరిగి పడిపోయాడు. గుండె ప్రధాన రక్తనాళంపై ఎన్యూరిజమ్ (రక్తనాళంపై బుడగ) ఏర్పడినట్లు గుర్తించి శస్త్రచికిత్సకు స్థానిక వైద్యులు సిఫార్సు చేశారు. గుంటూరులో ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ ఐ.మారుతీ ప్రసాద్‌ను కలవగా, మార్చి ఒకటిన సురేష్‌కు అరుదైన బెంటాల్ డీ బ్రాంచింగ్ సర్జరీ విజయవంతంగా చేశారు. ఎన్యూరిజమ్ ఉన్న రక్తనాళం స్థానంలో కృత్రిమ గుండె కవాటం "అయోర్టిక్ ఎండోవ్యాస్క్యులర్ స్టెంట్ గ్రాఫ్ట్" (టీవర్) వేశారు. ఇలాంటి పెద్ద స్థాయి గుండె శస్త్రచికిత్స చేస్తున్నప్పుడు సాధారణంగా రోగి శరీర ఉష్ణోగ్రతను 18 డిగ్రీలకు తగ్గించి, (హైపోథెర్మియా) గుండె రక్తప్రసరణ నిలిపివేసిన తర్వాత సర్జరీ చేస్తారు. ఇలా చేయడం వల్ల కొన్నిసార్లు నరాల సంబంధిత సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండటంతో పాటు రక్తస్రావం అధికంగా జరుగుతుంది. సర్క్యులేటరీ అరెస్ట్ నివారించేందుకు తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా..టోటల్ ఎండోవ్యాస్క్యులర్ పద్ధతిలో ఆపరేషన్ జరిపినట్లు డాక్టర్ మారుతీ ప్రసాద్ తెలిపారు. రోగి కోలుకోవడంతో శనివారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జీ చేసినట్లు వెల్లడించారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

గుంటూరు(తూర్పు), మార్చి 22(ఆంధ్రజ్యోతి): జాతీయ సమితి పిలుపులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్లో శనివారం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకిటి అరుణ్ కుమార్ అధ్యక్షతన ఆ పార్టీ జిల్లా సమితి సభ్యుల సమావేశం జరిగింది. ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 23న స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు దేశవ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో రాజకీయ ప్రచారం జరుగుతుందని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు.

కవిత్వం ఒక సృజనాత్మక ప్రక్రియ.. నిరంతర సాధన

గుంటూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కవిత్వం ఒక సృజనాత్మక ప్రక్రియ అని, అది ఒక నిరంతర సాధన అని కవి బండి జమదగ్ని అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా కవిత్వం-సామాజిక ఆయుధం అనే అంశంపై జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. సాహితీ వేత్త ముప్పాళ్ళ ప్రసాదరావు, సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, వీవీ రావ్, కవి శేషఫణి శర్మ, కవయిత్రులు పింగళి భాగ్యలక్ష్మి, మాధవి తదితరులున్నారు.

30న ఉగాది క్రీడా పురస్కారాలు ప్రదానం

గుంటూరు(తూర్పు), మార్చి 22(ఆంధ్రజ్యోతి): గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్, గ్లోబల్ స్పోర్ట్స్ (స్పోర్ట్స్ మ్యాగజైన్)ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన ఉగాది పురస్కరించుకుని స్థానిక జేకేసీ కళాశాల రోడ్డు, హనుమాన్ నగర్, వివివి హెల్త్ హబ్‌లో ఉగాది క్రీడా పురస్కారాల అవార్డులను అందజేస్తున్నట్లు గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ తెలిపారు.

ముగిసిన యూత్ పార్లమెంట్ పోటీలు

● రాష్ట్రస్థాయిలో పది మంది ఎంపిక

గుంటూరు(విద్య), మార్చి 22(ఆంధ్రజ్యోతి): స్థానిక టీజేపీఎస్ కళాశాలలో రెండురోజులుగా జరుగుతున్న యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి పోటీలు శనివారం ముగిశాయి. కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల నుంచి విచ్చేసిన 150 మంది యువతీ, యువకులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో పట్టాభి చైతన్య, ఇందు మతి, సాయి ఫణి కిరణ్ (బాపట్ల), ఎంరామారావు, మల్లెల సాయి (ఎన్టీఆర్), ఎం.మేఘన, ఏ.స్వరాజ్యలక్ష్మి (గుంటూరు), ఓ.మరియ బాబు, బి.రామలక్ష్మి ప్రియ (పల్నాడు), ఎం.హరి ప్రియ, ఎం.గాయత్రి (కృష్ణా) జిల్లాల నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 28న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపల్ డాక్టర్ అనితాదేవి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను నెహ్రూ యువ కేంద్ర యూత్ అధికారి కిరణ్మయి, నోడల్ అధికారి డాక్టర్ జేవీ సుధీర్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జయ శైలజ, యూత్ పార్లమెంట్ కమిటీ సభ్యులు సీహెచ్ రాంబాబు, డాక్టర్ నాగ నిర్మల, డాక్టర్ కేబీహెచ్ శాస్త్రి, జ్యోతి, మేజర్ పి.కుమార్ రాజా, బి.శ్రీనివాసరావు, కళాశాల కార్యదర్శి కేవీ బ్రహ్మం అభినందించారు.

భారతీయ సంప్రదాయ కళల పునఃవైభవానికి కృషి చేయాలి

● కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యుడు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి



భవన్స్ అకాడమీ ఆఫ్ కల్చరల్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌ను ప్రారంభిస్తున్న వేదాంతం రామలింగశాస్త్రి, పాల్గొన్న గజల్ శ్రీనివాస్, రామచంద్రరాజు తదితరులు

గుంటూరు(తూర్పు), మార్చి 22 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళల పునఃవైభవానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైనదని కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యుడు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి అన్నారు. స్థానిక కలెక్టరేట్ బంగ్లా రోడ్డు, భారతీయ విద్యా భవన్‌లో ఏర్పాటు చేసిన భవన్స్ అకాడమీ ఆఫ్ కల్చరల్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సభాధ్యక్షుడు, ప్రఖ్యాత గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ లలిత కళలు మన భారత జీవన గమనంలో భాగమని తెలిపారు. భారతీయ విద్యా భవన్స్ కార్యదర్శి పి.రామచంద్రరాజు మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు భారతీయ సాంస్కృతిక లలిత కళలలో ప్రావీణ్యం ఉన్నట్లయితే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. అనంతరం ప్రభుత్వ సంగీత నాటక పాఠశాల ప్రిన్సిపల్ మార్టూరు హరిబాబు, సాయి మంజీరా ఆర్ట్ అకాడమీ కార్యదర్శి కాజా వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, గాయత్రి మహిళా సంగీత సన్మండలి ప్రధాన కార్యదర్శి శేషు రాణి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సాహితీ సమాఖ్య కన్వీనర్ ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ, విద్యా భవన్ కోశాధికారి రామ్ సుబాష్, ప్రిన్సిపల్ హేమాంబ, హిందూ కళాశాల తెలుగు విభాగాధిపతి యల్లాప్రగడ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

గుంటూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): శాలివాహన చక్రవర్తి జయంతి కార్యక్రమం నగరంలో పలు చోట్ల జరిగింది. స్థానిక ఏటీ అగ్రహారంలోని ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం నగర కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజవరపు ఏడుకొండలు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి జయంతిని ఏటా ప్రభుత్వమే రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ నగర అధ్యక్షుడు పోరళ్ల అంకమ్మరావు, సీతారామయ్య పాల్గొన్నారు.

జిల్లా కార్యాలయంలో....

బృందావన్ గార్డెన్స్‌లోని అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో శాలివాహన చక్రవర్తికి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఇందుర్తి శివన్నారాయణ, ఆకారపు అంకమ్మరావు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి రోడ్డులో...

అమరావతి రోడ్డులోని లాం వద్ద శాలివాహన సమన్వయ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు రాజవరపు శ్రీనివాసరావు అధ్యక్షతన శాలివాహన జయంతి జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రాపోలు నారాయణ, బొల్లాపల్లి వెంకటేశ్వర్లు, రాజవరపు మురహరిరావు, మండేపూడి పురుషోత్తం, ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, కాజా శ్రీనివాసరావు, వీరభద్రం, గోవిందరాజులు పాల్గొన్నారు.

ఏసీ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్

గుంటూరు (విద్య) మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ విభాగంలో "యాన్ ఎకనామిక్ ఎనాలసిస్ ఆఫ్ డైరీ ఫార్మింగ్ ఇన్ గుంటూరు డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" అంశంపై పరిశోధనలు చేపట్టిన బుర్రి నిర్మలకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరిశోధన విభాగపు కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కడిమి మధుబాబు ఆమెకు పరిశోధన పర్యవేక్షకులుగా వ్యవహరించారు. డాక్టర్ నిర్మల ఏసీ కళాశాలలో ఎకనామిక్స్ అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బుర్రి నిర్మలను, అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

తెలుగునాడు యూనియన్‌కు గదిని కేటాయించాలి

గుంటూరు సిటీ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): తెలుగు నాడు మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్‌కు వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో రూము కేటాయించాలని జిల్లా అధ్యక్షుడు మాదల అప్పారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. గతంలో యూనియన్ కార్యకలాపాల కోసం కార్యాలయంలో రూమును కేటాయించిన విషయాన్ని ఆయన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి దృష్టికి తీసుకువెళ్లారు. ఇక్కడ రూము కేటాయించటం వల్ల తాము జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఉద్యోగులకు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా అధికారిని కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి మహబూబ్ సుభానీ, వర్కింగ్ ప్రెసిడెంట్ టి శ్రీనివాసరావు ఉన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

సొంత డివిజన్‌ను అభివృద్ధి చేయని మనోహర్ నాయుడు

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి

● 20వ డివిజన్‌లో రూ. 2.14 కోట్ల పనులకు శంకుస్థాపన

గుంటూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : నాలుగేళ్లపాటు మేయర్‌గా ఉండి సొంత డివిజన్‌ని కూడా అభివృద్ధి చేయని అసమర్థ కార్పొరేటర్‌గా కావటి మనోహర్ నాయుడు నిలిచిపోయారని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి తీవ్ర విమర్శలు చేశారు. నియోజకవర్గంలోని 20వ డివిజన్ నల్లచెరువులో రూ.2.14 కోట్ల పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఇన్‌చార్జి మేయర్ షేక్ సజీలాలు శనివారం శంకుస్థాపన చేశారు. నల్లచెరువులో పర్యటించి ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఆ ప్రాంత కార్పొరేటర్ అయిన కావటి మనోహర్ నాయుడు గెలిచిన తరువాత తమని గాలికి వదిలేశాడని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మనోహర్ తన ఇంటి వద్ద విశాలమైన రోడ్లు వేసుకొని, ఈ ప్రాంతంలో చిన్నపాటి వర్షానికే కాలువలు పొంగి, మునిగిపోతున్నా కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. పీకల వాగు అభివృద్ధి కోసం ఆక్రమణలు తొలగించాల్సి వస్తుందని, ప్రజలు సహకరించాలని, వారికి ప్రత్యామ్నాయ గృహ సదుపాయాన్ని కల్పిస్తామని వివరించారు. ఇన్‌చార్జి మేయర్ సజీలా మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ప్రజలకు మంచి రోడ్లు, డ్రెయిన్లు ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే శ్రమిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, షేక్ రబ్బానీ, తన్నీరు కృష్ణ, సయ్యద్ ఆదంసా, మొహమ్మద్ రఫీ, బాలకృష్ణ, బాషా, టెంట్ హౌస్ బాబు, కరిముల్, చంద్రగిరి బాబు, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవి ప్రజలు, టీడీపీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కేఎస్‌ఎస్ సర్వేతో పేదల ఆర్థిక పురోగతి

● తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): కుటుంబ సాధికార సర్వేతో పేద ప్రజల జీవన, ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరులోని ఆయన కార్యాలయంలో శనివారం క్లస్టర్ ఇన్‌చార్జులు, బీఎల్‌ఏలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేఎస్‌ఎస్ సర్వే ప్రతి కుటుంబం ఆర్థిక స్థితిగతులను తెలియజేస్తుందని, దీని ద్వారా ప్రభుత్వ పథకాలు వారికి వర్తింప చేస్తారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఇంటికీ ప్రభుత్వ లబ్ధి చేకూరాలని, దీనిపై టీడీపీ నేతలు దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సర్వేలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

వైసీపీ నేతల భూకబ్జాలపైనే ఫిర్యాదుల వెల్లువ

● ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్

గుంటూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): వైసీపీ నేతల భూకబ్జాలపైనే ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఐడీసీ) చైర్మన్ డేగల ప్రభాకర్ చెప్పారు. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజావేదికలో ఆయన పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. తమకు న్యాయం చేయాలని, వైసీపీ నేతల వల్ల అనేక ఇబ్బందులు పడిన బాధితులు ఆయన ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అక్కడిక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ భూ ఆక్రమణలు, తప్పుడు రిజిస్ట్రేషన్లపై ఫిర్యాదులు వెల్లువెత్తాయన్నారు. అన్యాయంగా వైసీపీ నాయకులు భూ ఆక్రమణలు చేశారని బాధితు లు వాపోయారని తెలిపారు. బాధితులకు తగిన న్యాయం చేసేందుకు ప్రభుత్వం ఉందని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు.



టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్

దివిస్ ల్యాబ్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

గుంటూరు(విద్య),మార్చి 22(ఆంధ్రజ్యోతి): స్థానిక అమరావతి రోడ్డులో గల హిందూ ఫార్మసీ కళాశాలలో శనివారం భారతీయ బహుళ జాతి ఔషధ తయారీ సంస్థ దివిస్ లాబొరేటరీస్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ కళాశాలల నుంచి 150 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి దివిస్ లాబొరేటరీస్ హెచ్.ఆర్.డి. ప్రతినిధులు కె.రామకృష్ణ, కె.ప్రతాప్ రాయుడు పర్యవేక్షణలో విద్యార్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇంటర్వ్యూలో 50 మందిని ఎంపిక చేశారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదన రావు, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష, ప్లేస్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన భక్తి గీతాలాపన

గుంటూరు(తూర్పు), మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళా వేదికపై శనివారం జరిగిన భక్తిగీతాలాపన ప్రేక్షకులను ఆకట్టుకుంది.



ప్రింటింగ్ యూనిట్ విభాగాన్ని పరిశీలిస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, చిత్రంలో డీజీఎం సూదా రామచంద్రరావు, ఎడిషన్ ఇన్‌చార్జి సూర్యదేవర సాంబశివరావు, బ్యూరో ఇన్‌చార్జి గింజుపల్లి భాస్కరరావు తదితరులు



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా శనివారం గుంటూరులోని వెంగళాయపాలెం యూనిట్ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. పెద్దసంఖ్యలో పాఠకులు, ఏజంట్లు తరలిరాగా కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిలు చందాదారులు పంపిన వేలాది కూపన్ల నుంచి విజేతలను ఎంపిక చేశారు. విజేతలకు స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలపగా.. వారు అమితానందం చెందారు. మొదటి మూడు బహుమతులతో పాటు 125 మందికి కన్సోలేషన్ బహుమతులకు డ్రా తీశారు. యూనిట్ మొదటి బహుమతిగా మోటార్ బైక్, రెండో బహుమతిగా 185 లీటర్ల రిఫ్రిజిరేటర్, మూడో బహుమతిగా 32 అంగుళాల కలర్ టీవీని పాఠకులు దక్కించుకున్నారు.

-గుంటూరు - ఆంధ్రజ్యోతి



కన్సోలేషన్ విజేతల లక్కీడ్రా తీస్తున్న ప్రముఖ హోమియో వైద్యుడు ఓవీ రమణ



కన్సోలేషన్ విజేతల లక్కీడ్రా తీస్తున్న ఆంధ్రజ్యోతి ఉద్యోగులు

కన్సోలేషన్ బహుమతుల వివరాలు

క్రస	విజేత పేరు	ఊరిపేరు	మండలం
1	మారెళ్ళ హృషిత	విద్యానగర్	గుంటూరు
2	పడమట బాలాజీ	కోనేటిపురం	భట్టిప్రోలు
3	కాలంగి కిన్నరేశ్వర గుప్తా	కన్నావారితోట	గుంటూరు
4	కోగంటి యుగంధర్ సాయి	క్రాప	కొల్లూరు
5	తడికమల్లి శ్రీనివాసరావు	రేపల్లె	రేపల్లె
6	ఆకురాతి లీలా వెంకటకృష్ణ	ఫిరంగిపురం	ఫిరంగిపురం
7	షేక్ జానీ బాషా	బొల్లాపల్లి	బొల్లాపల్లి
8	పూట్ల ఆంజనేయులు	మంగళగిరి	మంగళగిరి
9	శ్రీ రామినేని రాజేష్	బుచ్చయ్యపాలెం	పెదకూరపాడు
10	యామసాని కాశయ్య	నెహ్రూనగర్,	మాచర్ల
11	బి. వంశీ	కర్లపూడి	అమరావతి
12	తుమ్మల కోటేశ్వరరావు	నారాకోడూరు	చేబ్రోలు
13	మన్నే శివ నారాయణ	రెంటచింతల	రెంటచింతల
14	మాచవరపు శ్రీనివాసరావు	పి.టి.పఱ్ఱు	పొన్నూరు
15	మేడూరు యోగానంద శేఖర్	అమృతలూరు	అమృతలూరు
16	ఉదయగిరి సిరి	శావల్యాపురం	శావల్యాపురం
17	పులుకూరి లక్ష్మీనారాయణ	ఎ. ముప్పాళ్ళ	ఈపూరు
18	కళ్ళం రామాంజిరెడ్డి	శిరిగిరిపాడు	వెల్దుర్తి
19	అనంత నరశింహారావు	వెంకటకృష్ణాపురం	పెదకాకాని
20	మేడసాని రమేష్ బాబు	చంద్రమౌళినగర్	గుంటూరు
21	సూరపనేని పడిగేశ్వరరావు	మాచర్ల	మాచర్ల
22	వి. లవకిషోర్	ముత్యాలరెడ్డినగర్	గుంటూరు
23	టి.పద్మ	పెదగొట్టిపాడు	ప్రత్తిపాడు
24	డి. హన్విక్	రామిరెడ్డినగర్	గుంటూరు
25	టి. శ్రీహరి	జొన్నలగడ్డ	నర్సరావుపేట
26	కె. చినసింగయ్య	నగరాలు	గుంటూరు
27	ఉప్పలపాటి శివరంజిని	పెదకూరపాడు	పెదకూరపాడు
28	పుసులూరి సతీష్	శాఖమూరు	తుళ్ళూరు
29	ఇన్నగంటి సింగారావు	అప్పికట్ల	బాపట్ల
30	గద్దె నరశింహారావు	జె.కె.సి. రోడ్డు	గుంటూరు
31	సాగి కోటయ్య శాస్త్రి	పరగటిచర్ల	రొంపిచర్ల
32	గోగినేని సుమంత్	నిడుబ్రోలు	పొన్నూరు
33	రావిపూడి నాగేశ్వరరావు	కుంచనపల్లి	తాడేపల్లి
34	యస్. కె. గౌస్య	అమరావతి	అమరావతి
35	బి. శివాడి లక్ష్మి	కె.వి.పి. కాలని	గుంటూరు
36	సి.హెచ్. శివకృష్ణ	అరండల్‌పేట	గుంటూరు
37	సజ్జల రవీంద్ర	చావలి	వేమూరు
38	కేశం బాలకోటేశ్వరరావు	నల్లపాడు	గుంటూరు
39	పి. హర్షద్ ఖాన్	పిడుగురాళ్ళ	పిడుగురాళ్ళ
40	పిన్నమనేని చౌడేశ్వరరావు	తక్కెళ్ళపాడు	పెదకాకాని
41	గోళ్ళ అలేఖ్య	నడికూడి	దాచేపల్లి
42	అరవపల్లి సురేష్ బాబు	నల్లచెరువు	గుంటూరు
43	కంతేటి బ్రహ్మయ్య	తుళ్లూరు	తుళ్లూరు
44	వల్లగట్ల సామ్రాజ్యం	పెదచెరువు	నర్సరావుపేట
45	గింజుపల్లి సాంబశివరావు	ప్రత్తిపాడు	ప్రత్తిపాడు
46	యలవర్తి శ్రీనివాసరావు	వినుకొండ	వినుకొండ
47	బొమ్మిశెట్టి జయసూర్య	నంబూరు	పెదకాకాని
48	పూల వెంకటేశ్వర్లు	శ్రీనివాసనగర్	నర్సరావుపేట
49	స్వర్గం వెంకటేశ్వర్లు	తాడికొండ	తాడికొండ
50	పుల్లగూర తిలక్	కొల్లిపర	కొల్లిపర
51	కొట్రగడ్డ నాగేంద్ర ప్రసాద్	తెనాలి	తెనాలి
52	షేక్ తాజఅహ్మద్	అచ్చంపేట	అచ్చంపేట
53	నంబూరు శ్రీనివాసరావు	పెదపరిమి	తుళ్లూరు
54	కానుగంటి జానయ్య	అనుపాలెం	రాజుపాలెం
55	సయ్యద్ జిలాని	పాతగుంటూరు	గుంటూరు
56	మండవ మురళీకృష్ణ	సుబ్బయ్యతోట	చిలకలూరిపేట
57	కుర్రా ధీరజ్	బాపట్ల	బాపట్ల
58	తాతా ఉమామహేశ్వరరావు	పొన్నూరు	పొన్నూరు
59	దేవరపల్లి రాజశేఖర్	పేరేచర్ల	మేడికొండూరు
60	కె. రాజశేఖర్	నిడమర్రు	మంగళగిరి
61	యస్. విజయప్రకాశ్	చెరుకుపల్లి	చెరుకుపల్లి
62	మన్నెం వెంకటనాగబాబు	రేపల్లె	రేపల్లె
63	కోటిపల్లి శ్రీనివాస్	ఐతానగర్	తెనాలి
64	బి. అరుణ్‌కుమార్	పొన్నూరు	పొన్నూరు
65	గుండిమెడ శ్రీ మేరీ సౌమ్య	చిలువూరు	దుగ్గిరాల
66	కోట అరుణ్‌బాబు	కొరిటెపాడు	గుంటూరు
67	ఆరేటి అనురధ్	శావల్యాపురం	శావల్యాపురం
68	పరచూరి రవీంద్రబాబు	ఏ.టి. అగ్రహారం	గుంటూరు
69	వీరపల్లి నరసమ్మ	కుంకలగుంట	నకరికల్లు
70	పూజల ఏడుకొండలు	88 తాళ్ళూరు	క్రోసూరు
71	కొత్తా చెంచయ్య	ముత్తంశెట్టిపాలెం	తెనాలి
72	దామినేని శ్రీనివాసరావు శిరీషా	నాదెండ్ల	నాదెండ్ల
73	దార్ల నాగమురళి	విజయపురికాలని	గుంటూరు
74	నీలం లక్ష్మి స్వాతి	పాత గుంటూరు	గుంటూరు
75	బలుసుపాటి వెంకటసుబ్బయ్య	భీమవరం	సత్తెనపల్లి
76	యస్.కె.అబ్దుల్ జిలాని	బ్రాడీపేట	గుంటూరు
77	షేక్. మహ్మద్ రఫీ	క్రోసూరు	క్రోసూరు
78	మాచర్ల ఈశ్వరమ్మ	మాచర్ల	మాచర్ల
79	పందిరి నాగరాజు	కృష్ణనగర్	గుంటూరు
80	గోరంట్ల వీరాంజనేయులు	లక్ష్మీనగర్	గుంటూరు
81	దోరెడ్ల పూర్ణచంద్రరావు	సత్తెనపల్లి	సత్తెనపల్లి
82	షేక్. షర్మిల	ఉప్పలపాడు	పెదకాకాని
83	యర్రం వెంకట్రావు	దొండపాడు	నర్సరావుపేట
84	గజని రామకృష్ణకృష్ణసాయి	రైలుపేట	బాపట్ల
85	పోసా రామలక్ష్మీ తిరపతమ్మ	వినుకొండ	వినుకొండ
86	కాకర్ల వీరరాఘవరావు	అంగలకుదురు	తెనాలి
87	ఎ. శ్రీనివాసరావు	మారుతీనగర్	గుంటూరు
88	మేడేపల్లి మనోజ్‌కుమార్	వసంతరాయపురం	గుంటూరు
89	శానం సుధాకర్	యస్.సి. కాలని	నల్లపాడు
90	ఆలపాటి అంకారావు	గూడవల్లి	చెరుకుపల్లి
91	వి. వరలక్ష్మణరావు	కారంపూడి	కారంపూడి
92	ముప్పా సాంబశివరావు	అనంతవరప్పాడు	వట్టిచెరుకూరు
93	పల్లపోతు వాగ్దేవి	నెహ్రూనగర్	గుంటూరు
94	నవాల కోటేశ్వరరావు	అప్పాపురం	కాకుమాను
95	చిన్నం రవళి	సత్తెనపల్లి	సత్తెనపలి
96	అత్తలూరి లక్ష్మీనరసమ్మ	గుజ్జనగుండ్ల	గుంటూరు
97	పఠాన్ మక్బుల్ అలీఖాన్	పొన్నెకల్లు	తాడికొండ
98	గుండె ఉషారాణి	మంగళగిరి	మంగళగిరి
99	శానంపూడి హరిబాబు	ప్రకాష్‌నగర్	నర్సరావుపేట
100	కె. ఉమామహేశ్వరాచారి	పిడుగురాళ్ళ	పిడుగురాళ్ళ
101	కౌతవరపు శ్రీనివాసరావు	బాలాజీనగర్	మంగళగిరి
102	రామిశెట్టి లక్ష్మీ చంద్రశేఖర్	చిలకలూరిపేట	చిలకలూరిపేట
103	సొంగ ఏసుదాసు	కర్లపాలెం	కర్లపాలెం
104	షేక్. సైదా	పమిడిపాడు	నర్సరావుపేట
105	మద్దిబోయిన కుమారస్వామి	పాతగుంటూరు	గుంటూరు
106	శ్రీ ఆదిలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్	వినుకొండ	వినుకొండ
107	గోకరాజు సీతారామరాజు	ఖాజీపాలెం	పిట్టలవానిపాలెం
108	షేక్ అబ్దుల్లా	దాచేపల్లి	దాచేపల్లి
109	డి. సుజాత	గణపవరం	నాదెండ్ల
110	నాగుబంది రమేష్	గురజాల	గురజాల
111	లక్కు వెంకటేశ్వర రెడ్డి	కుంకలకుంట	నకరికల్లు
112	తండా సౌమ్య	కారంపూడి	కారంపూడి
113	గంగా నర్మద	ధరణికోట	అమరావతి
114	బి. నాగేశ్వరరావు	సంగడిగుంట	గుంటూరు
115	పెండ్యాల జగన్‌మోహనరావు	పాలపర్రు	పెదనందిపాడు
116	బండారుపల్లి జగన్‌మోహనరావు	సాతులూరు	నాదెండ్ల
117	కొమరశెట్టి వెంకటేశ్వర్లు	నారాయణపురం	దాచేపల్లి
118	వీరమాచనేని వెంకటేశ్వరరావు	సంగంజాగర్లమూడి	తెనాలి
119	ఏ.వి. కృష్ణారావు	మంత్రిపాలెం	నగరం
120	సీదా యస్విని	నాజర్‌పేట	తెనాలి
121	మానస బండ్లమూడి	రెడ్డిపాలెం	గుంటూరు
122	షేక్ గాలీబ్‌సాహెబ్	కొప్పురావూరు	పెదకాకాని
123	అద్దేపల్లి పోతురాజు	ఖాజీపాలెం	పిట్టలవానిపాలెం
124	పరిశపోగు అనిత	బడేపురం	తాడికొండ
125	గారపాటి ప్రసాద్	నవులూరు	మంగళగిరి

పేదల ఆరాధ్య దైవం ఎన్‌టీఆర్

విగ్రహాల ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యేలు

అమరావతి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) ఉమ్మడి రాష్ట్రంలో పేదల సంక్షేమానికి కృషి చేసిన మహానుభావుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నెమలికల్లు గ్రామంలో జరిగిన ఎన్‌టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాష్యం ప్రవీణ్‌తోపాటు గన్నవరం, గుడివాడ, చీరాల ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, మద్దులూరి మాలకొండయ్య, టీటీడీ బోర్డు సభ్యులు ఎస్ నర్సిరెడ్డి, టీడీపీ తెలంగాణ మాజీ అధ్యక్షులు బీ నరసింహులు ముఖ్యఅతిథులుగా పాల్గొని యాదవ యూత్, టీడీపీ గ్రామ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు ఎన్‌టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించారు. నాయకులకు గ్రామస్థులు, మహిళలు ఘన స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. విగ్రహాలతో పాటు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ముఖద్వారం, రూ.6 లక్షలతో నిర్మించిన దుకాణ సముదాయం, రూ.లక్షతో నిర్మించిన బస్ షెల్టర్, రూ.4 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రెయిన్స్ రూ. 2కోట్లతో నిర్మించిన నెమలి కల్లు-మండెపూడి బీటీ రోడ్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ ఆదర్శంగా రాజకీయాల్లోకి వచ్చానని అదే స్ఫూర్తితో పేదల సంక్షేమానికి ప్రజాసమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ అంటే ఎన్‌టీఆర్ గుర్తుకు రావాలని గడ్డం గ్యాంగ్ కాదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన అక్రమాలు నేడు ఒక్కొక్కరిని జైలు పాలు చేస్తున్నాయని, త్వరలో కొడాలి నాని కూడా జైలుకు వెళ్లడం తప్పదన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ కిలో బియ్యం రెండు రూపాయలు, మహిళలకు ఆస్తిలో సమాన వాటా అమలు చేసిన మహానుభావుడు ఎన్‌టీఆర్ అన్నారు. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గ్రామంలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. టీటీడీ బోర్డు సభ్యులు ఎన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి, ఎందరికో రాజకీయ జన్మను ఇచ్చిన కారణ జన్ముడు ఎన్‌టీఆర్ అని కొనియాడారు. అనంతరం అతిథులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ మాజీ అధ్యక్షుడు బీ నరసింహులు, బీసీ కార్పోరేషన్ డైరక్టర్ గంగాధర్, టీడీపీ ఐదు మండలాల అధ్యక్షులు, ఎంపీపీ ఎం హనుమంతరావు, కే వసంతరావుతో పాటు స్థానిక నాయకులు యడ్లపల్లి రాము, బుచ్చిరెడ్డి, పరంధామయ్య ఎంపీడీవో శివపార్వతి, డీఈ వాణీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, మద్దులూరి మాలకొండయ్య తదితరులు

నృసింహుని దర్శించుకున్న మోహనకృష్ణ



దిగువ సన్నిధిలో పూజలు చేస్తున్న నందమూరి మోహనకృష్ణ

మంగళగిరి సిటీ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు తనయుడు, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ నందమూరి మోహనకృష్ణ శనివారం మంగళాద్రి క్షేత్రాన్ని దర్శించారు. దిగువ సన్నిదిలోని తూర్పు రాజగోపురం వద్ద దేవస్థానం అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ లక్ష్మీనృసింహస్వామి, శ్రీ రాజ్యలక్ష్మీ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనరు, ఆలయ ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డి నృసింహుని చిత్రపటంతో కూడిన జ్ఞాపికను మోహనకృష్ణకు బహూకరించారు.

మంగళగిరిలో.. అభివృద్ధి పరుగులు

రూ.2 వేల కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు

స్వచ్ఛ మంగళగిరే లక్ష్యంగా లోకేశ్ అడుగులు



ఎంటీఎంసీ ప్రధాన కార్యాలయం



(ఆంధ్రజ్యోతి, మంగళగిరి)

మంగళగిరికి మంచి రోజులొచ్చాయ్! వచ్చే ఏడాదిలోగా ఆదర్శ నియోజకవర్గంగా.. స్వచ్ఛ మంగళగిరిగా ఆవిర్భవించబోతుంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికలను మంత్రి నారా లోకేశ్ పట్టుదలతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఏడాదిన్నరలోగా మంగళగిరి నియోజకవర్గంలో రమారమి రూ.2 వేల కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలను జరిపించేలా కార్యాచరణను మొదలుపెట్టారు. దేశం మొత్తం చూసేలా మంగళగిరి అభివృద్ధిపై తన మార్కు ఉంటుందోని గతంలో చెప్పినట్లు లోకేశ్ చేసి చూపించబోతున్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలో సుమారు రూ 1726 కోట్లకు పైగా పలు అభివృద్ధి కార్యక్రమాలను రెండు మాసాల్లోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మంగళాద్రి లక్ష్మీనృసింహస్వామి దేవస్థానాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేసేందుకురూ.150 కోట్ల ప్రతిపాదనలతో మాస్టర్‌ప్లాన్‌ను రూపొందిస్తున్నారు. వీటికన్నా ముందు చినకాకాని వద్ద రూ.53 కోటతో వంద పడకల ప్రభుత్వాస్పత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇచ్చిన మాట కోసం లోకేశ్ మంగళగిరికి నిధుల వరదను పారిస్తున్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలో వివిధ ప్రాజెక్టుల అమలు కోసం సుమారు రూ.1726 కోట్లను ఖర్చు చేసేలా కార్యక్రమాన్ని వచ్చే మే నెల నుంచే చేపడుతున్నారు. ఈ భారీ ప్రాజెక్టుల అమలుకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇటీవలే మంత్రి లోకేశ్ ఉండవల్లిలోని తన నివాసంలో పురపాలకశాఖమంత్రి నారాయణ, ఇతర మున్సిపల్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ పనును వచ్చే మే నెలకల్లా ప్రారంభించి 18 మాసాల్లోగా పూర్తి చేయాలని లక్ష్యం నిర్ణయించారు.

ప్రతిష్ఠాత్మకంగా యూజీడి పనులు

మంగళగిరి అంతటా రూ.983 కోట్లతో భూగర్భ డ్రెయినేజి వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులను వచ్చే మేలో ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని లోకేశ్ స్పష్టం చేశారు. వెంటనే టెండర్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఎంటీఎంసి పరిదిలో మొత్తం 540 కిలో మీటర్ల మేర ఈ పనులను చేపడతారు. రాజధాని పరిధిలోని గ్రామాలను ప్రస్తుత యూజీడీ పనుల నుంచి మినహాయిస్తారు. పదేపదే రోడ్లను తవ్వాల్సిన అవసరం లేకుండా ఒకేమారు అన్నీ భూగర్భయుత పనులన్నింటిని జరిపించేయాలని లోకేశ్ అధికారులకు స్పష్టం చేశారు. దీనివల్ల ఖర్చు తగ్గడంతో పాటు ప్రజలకు చికాకు కూడా తప్పుతుందన్నారు. యూజీడీ పనులకు తోడు భూగర్భంలోనే తాగునీటి పైప్‌లైన్లు, గ్యాస్‌లైన్లు, విద్యుత్‌లైన్లు వేసేలా చర్యలు చేపడుతున్నట్టు లోకేశ్ తెలిపారు. మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాలతో పాటు విలీన గ్రామాలలో కూడా ఆయా పనులను ఏకకాలంలో చేపడతారు. యూజీడీ పనులు పూర్తయిన వెంటనే రోడ్లను పునర్నిర్మించేందుకు రూ.192 కోట్లతో యాక్షన్‌ప్లాన్‌ను సిద్ధం చేశారు. ఆయా అభివృద్ధి పనులకు హామ్(హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో యాభై శాతం, ఏపీ సీఆర్‌డీఏ నుంచి 25 శాతం, యూఎల్‌బీ నిధుల నుంచి 25 శాతం నిధులను సమీకరించనున్నారు.

రూ.414 కోట్లతో తాగునీటి పథకం

2040 నాటికి ఎంటీఎంసీ పరిధిలోని జనాభా సుమారు 4,33,000గా అంచనా వేస్తూ వారి తాగునీటి అవసరాల నిమిత్తం తాగునీటి పంపిణీ వ్యవస్థ ఏర్పాటుకు లోకేశ్ పథకరచన చేశారు. దీని ప్రకారం ప్రస్తుతం మంగళగిరిలోని 10 ఎంఎల్‌డీ తాగునీటి ప్లాంటుకు తోడు అదనంగా మరో 78 ఎంఎల్‌డీ ప్లాంటును సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం రూ.414.93 కోట్లు ఖర్చు కాగలవని అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.252 కోట్లు, అమృత్ పథకం కింద రూ.51 కోట్లు పొందేలా పురపాలకశాఖ రూటుమ్యాప్‌ను సిద్ధం చేసింది. విలీన గ్రామాలకు సంబంధించి చేపట్టే తాగునీటి పథకం పనులకురూ.111 కోట్లు ఖర్చు కానున్నాయి. తాడేపల్లి పీడబ్ల్యూడి వర్కుషాపు వద్ద జీఎల్‌ఎస్‌ఆర్(గ్రౌండు లెవల్ సర్వీస్ రిజర్వాయర్), మంగళగిరి గండాలయపేట వద్ద మరో జీఎల్‌ఎస్‌ఆర్‌ను నిర్మిస్తారు. ఇవిగాక ఎంటీఎంసి పరిధిలో మొత్తం 22 ఈఎల్‌ఎస్‌ఆర్ (ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్)లను నిర్మిస్తారు. 436 కిలోమీటర్ల మేర తాగునీటి పైప్‌లైన్లను కొత్తగా ఏర్పాటు చేయనున్నారు.

రూ.137 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లు

నగరంలో వరద నీటి మళ్లింపు కోసం రూ.137 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లను మూడు అడుగుల లోతులో నిర్మించనున్నారు. మంగళగిరి, బ్రహ్మానందపురం, ఎర్రబాలెం, తాడేపల్లి, సీతానగరం కొండలనుంచి వచ్చే వరద జలాలను సురక్షితంగా తరలించేలా డ్రెయిన్లను ముందుచూపుతో 72 కిలోమీటర్ల పొడవున ఏర్పాటు చేయనున్నారు.

మణిపాల్‌కు విచ్చేసిన గవర్నర్

తాడేపల్లి టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు శనివారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రికి విచ్చేశారు. సాయంత్రం 5 గంటలకు వచ్చిన ఆయన సుమారు గంటన్నర అనంతరం విజయవాడలోని రాజ్‌భవన్‌కు తిరిగి వెళ్లారు. సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం గవర్నర్ దంపతులు వచ్చారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

పంట కుంటలతో రైతులకు ఎంతో మేలు

● ఎంపీడీవో శివపార్వతి

ప్రత్తిపాడు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రైతులు తమ పొలాలలో పంట కుంటలు తవ్వుకోవడం ద్వారా ఎంతో మేలు కలుగుతుందని ప్రత్తిపాడు ఎంపీడీవో శివపార్వతి తెలిపారు. మండలపరిధిలోని తుమ్మలపాలెంలో ఉపాధిహామీ పథకం ద్వారా పంట కుంటలు తవ్వే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

● **పెదనందిపాడు, (ఆంధ్రజ్యోతి):** రైతులు తమ పంట పొలాల్లో పంట కుంటలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని ఎంపీడీవో శ్రీలక్ష్మీకుమారి అన్నారు. మండల పరిధిలోని జీజీపాలెం, అన్నపర్రు, పాలపర్రు గ్రామాల్లో పొలాల్లో పంట కుంటల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీవో సాంబశివరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ(ముక్కామల)(ఆంధ్రజ్యోతి): రైతులు తమ పంట పొలాల్లో తప్పనిసరిగా పంటకుంటలను తీసుకోవాలని ఎంపీడీవో కే.సమతావాణి అన్నారు. ముక్కామల గ్రామంలో పంట కుంటల తీయటానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ చిమటా వెంకటేశ్వర్లు, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు నీలాల కృష్ణారావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరు, (పెదపరిమి)(ఆంధ్రజ్యోతి): పెదపరిమి గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్ఆర్‌జీఈఎస్ నిధులతో పంట కుంట ఏర్పాటుకు శనివారం శంకుస్థాపన చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో కానూరి శిల్పా హాజరైయ్యారు. పోతుగుంట నాగమల్లేశ్వరావు పొలంలో నీటి గుంటకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎ. శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పుట్టి రామచందరావు, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల (ఆంధ్రజ్యోతి): పొలాల్లో పంటకుంటలను నిర్మించుకోవడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లోనూ రైతులు పంట సాగుకు అవకాశం కలుగుతుందని ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. మోరంపూడిలో రైతులు రామిరెడ్డి, బ్యూలారాణిల పొలాల్లో పంటకుంటల నిర్మాణానికి శనివారం స్థాపన చేశారు. ఏపీవో మధుబాల సర్పంచ్ ఇత్తడి రమేష్, చంటి, డిస్ట్రిబ్యూటరీకమిటీ చైర్మన్ గొర్నేని అనిల్, శ్రీనివాసశర్మ పలువురు ఉపాధిహామీ కార్మికులు పాల్గొన్నారు.

'తల్లికి వందనం' పథకాన్ని అమల్లోకితేవాలి

● ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి

తాడేపల్లి (కొలనుకొండ), మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకాన్ని అమల్లోకి తేవాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి డిమాండ్ చేశారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు బీ ప్రభావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అరకొర నిధులతో తల్లికి వందనం అమలు పెడతారా లేక పథకానికే వందనం పెడతారా అని ప్రశ్నించారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీ రమాదేవి మాట్లాడు తూ ఇంటిలో ఎంతమది విద్యార్థులుంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినా ప్రభుత్వం వచ్చే జూన్ మాసంలో అమలు చేస్తామని చెప్పటం అన్యాయమన్నారు. తాత్కాలిక బడ్జెట్‌లో తల్లికి వందనం పథకానికి రూ.5387 కోట్లు ప్రకటించి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదన్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులు

మంగళగిరిసిటీ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ మంగళగిరిలో భాగంగా ఎంటీఎంసీ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయి. ఆరో రోజైన శనివారం మంగళగిరి పట్టణంలోని ఎల్బీ నగర్, వీవర్స్ కాలనీ, గాజుల వారి వీధి, నాపరాళ్ల బజార్, తాడేపల్లి పట్టణంలోని 6వ వార్డులో అధికారులు, కూటమి నేతలు పర్యటించారు. రోడ్లపై చెత్తను ఏరివేసి మురుగుకాల్వలను శుభ్రం చేశారు. స్వచ్ఛ మంగళగిరిపై అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, టీటీడీ పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, అదనపు కమిషనర్ కే శకుంతల, కార్యదర్శి ఎం.దివ్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

గోవింద నామ్మరణతో మార్మోగిన అనంతవరం

తుళ్లూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): గోవింద నామస్మరణతో అనంతవరం మర్మోగింది. స్వామి వారి ఫాల్గుణ మాస తిరునాళ్ల, బ్రహ్మోత్సవాల సందర్భంగా కొండకు భక్తులు శనివారం పోటెత్తారు. ప్రభల బండ్లు స్వామి వారి సన్నిధికి మొక్కులు తీర్చుకోవటానికి చేరాయి. చంద్రబాబు సీఎం అయితే స్వామి వారికి చెంతకొచ్చి పొంగళ్లు పెడతామని మొక్కుకొని వెళ్లారు. రాయపూడి నుంచి ప్రభ కట్టుకొని శ్యాంకూరి రామారావు, మామిళ్లపల్లి శ్రీను రామకృష్ణ, పులిబండ్ల చెన్నయ్య, చిలకా బసవయ్య, సాహెబ్ జాన్ తదితర రైతులు చంద్రబాబు ముఖ్యమంత్రి కావటంతో అనంతవరం స్వామి వారి కొండకు వెళ్లి దర్శించుకొని మొక్కు తీర్చుకున్నారు.

సేద్యపు నీటికుంటలు పంటల వృద్ధికి దోహదం

● ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

ఫిరంగిపురం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : సేద్యపు నీటి కుంటలు భూగర్భ జలాల పెంపు కోసం పంటల అభివృద్ధికి దోహద పడుతాయని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని పొనుగు పాడులో జాతీయ జల దినోత్సవం సందర్భంగా చాగంటి అంజమ్మకు చెందిన పొలంలో సేద్యపు నీటి కుంటకు శంకుస్థాపన చేసిన ఆయన మాట్లాడారు. కూలీలు దరఖాస్తు చేసుకున్న పది రోజుల్లోగా పనులు కల్పిస్తామన్నారు. ఆస్తులు సృష్టించటం, కూలీల కు పనులు చూపించటమే ధ్యేయంగా ఈ పథకం అమలు జరుగుతుందన్నారు. నీటి కుంట వల్ల స్థలం వృథా కాకుండా గట్లపై పండ్ల మొక్కలు కూరగాయల మొక్కల ద్వారా అదనపు ఆదాయం వస్తుందన్నారు. డ్వామా పీడీ వీ శంకర్ మాట్లాడుతూ గేదలకు నీటి కోసం పంట



పొనుగుపాడులో పంట కుంట కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

కుంటలు ఉపయోగపడతాయన్నారు. చిన్న, సన్నకారు రైతులకు పంట కుంటలను మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కొత్తపల్లి కోటేశ్వరరావు, మండవ నరసింహారావు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో రవిబాబు, తహసీల్దార్ జే ప్రసాదరావు, ఏపీవో జయ కుమార్, ఏవో జే వాసంతి, కర్లపూడి రాఘవరావు, సూర్యనారాయణ, ఆరే పున్నారెడ్డి, చిట్టా వీరారెడ్డి, పీ హృదయ రాజు, తదితరులు, రైతులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

తాడికొండ, మార్చి 22(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను తాడికొండ నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ పంపిణీ చేశారు. రూ.20,03,066 లక్షల చెక్కులను లబ్ధిదారులు స్థానిక కూటమి నాయకుల సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి మధుసూధనరావు, గడ్డిపాటి సాంబశివరావు, దండమూడి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్ పంపింగ్ స్కీమ్ కాలువలో వ్యర్థాలు కలవకుండా చర్యలు చేపట్టాలి

● సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పీ మధు

తాడేపల్లి (కుంచనపల్లి), మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పచ్చని పంట పొలాలకు నీరందించే ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ పంటకాలువలో అపార్టుమెంట్ల నుంచి వచ్చే మురుగునీటీ వ్యర్థాలను వెంటనే నిలువరించాలని సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పీ మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి పరిధిలోని ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ పంటకాలవను వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. పంట కాలువను కలుషితం చేయొద్దంటూ మురుగు నివారణకు ప్రజలు మద్దతు ఇవ్వాలని వివిధ వ్యాపార సంస్థలను చిరువ్యాపారుల ను, స్థానిక ప్రజలను ఆయన కోరారు. గ్రామ పరిధిలోని బహుళ అంతస్తుల భవనం వరకు పంట కాలువను నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా




కాలువలో వ్యర్థాలు పరిశీలిస్తున్న సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు

విలేకరులతో మధు మాట్లాడుతూ ఎంటీఎంసీ పరిధిలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని మండిపడ్డారు. ఇప్పటికే కాలుష్యం బారినపడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 30వేల మందికి విద్యనందించే కేఎల్ యూనివర్సిటికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారిందని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. స్థానిక అపార్టుమెంటు వాసులు వ్యర్థపు నీరు పంట కాలువలోకి వదులుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. పంట కాలువలో వ్యర్థాలు, మురుగునీరు కలవడంతో వ్యవసాయదారుల పొలాలు చౌడుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం మున్సిపల్ కార్పొరేషన్ అయ్యాక ప్రజలపై పన్నుల భారం పెంచారే కాని పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు చేపట్టలేదన్నారు. చర్మవ్యాధులు వస్తున్నాయన్నారు. ఈ విషయంపై నివారణ చర్యలు చేపట్టకపోతే ఎంటీఎంసీ పరిధిలో నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఐక్య కార్యాచరణ కమిటీ పేరుతో సీఆర్ఎస్ కల్యాణమండపం సమీపంలో సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై నేతాజీ, ఎం రవి, బూరుగ వెంకటేశ్వర్లు, జొన్నా శివశంకర్, జె శేషయ్య, వేముల దుర్గారావు, కాజ వెంకటేశ్వరరావు, కృష్ణ, అమ్మిశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ నిఘా నేత్రంలో మండల గ్రామాలు

వట్టిచెరుకూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఎన్ఆర్ఐ ఉప్పుటూరి రామ్‌చౌదరి సహకారంతో ఆయన తండ్రి ఉప్పుటూరి చిన రాములు చారిటబుల్ ట్రస్ట్ అందించిన డ్రోన్ నిఘా నేత్రాన్ని శనివారం సీఐ రమా నాయక్ వట్టిచెరుకూరు - ముట్లూరు గ్రామాల మధ్య ప్రయోగాత్మకంగా రిమోర్ ద్వారా ప్రయోగించారు. తొలుత వట్టిచెరుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అయ్యన్నకుంట ఎస్సీ కాలనీ పరిసరాల్లో డ్రోన్ ఎగరటాన్ని అక్కడి కాలనీ వాసులు, పొలాల్లో పని చేస్తున్న వారు ఆసక్తిగా చూశారు. డ్రోన్ నిఘాతో మందుబాబులు, జూదరులకు ఇక పోలీసులు చుక్కలు చూపిస్తారని భయపడుతున్నారు. అలాగే ఏ



డ్రోన్ తీసిన ముట్లూరు ఏరియల్ వ్యూ

గ్రామంలోనైనా అసాంఘిక కార్యకలాపాలతో పాటు పరసర్పర ఘర్షణలకు పాల్పడుతున్న వారి సమాచారం తమకు అందితే డ్రోన్ ద్వారా ఘర్షణలకు పాల్పడే వారిని గుర్తించటం తేలిగ్గా ఉంటుందని సీఐ తెలిపారు. గ్రామాల్లో శాంతి భద్రతలు నెలకొల్పుతామన్నారు.



వట్టిచెరుకూరు మండలం వింజనంపాడులో ఓ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని సన్మానిస్తున్న ఉప్పుటూరి చిన్నరాములు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చిన్నరాములు తదితరులు **(వట్టిచెరుకూరు)**

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

తాడేపల్లి (కుంచనపల్లి), మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన 2 చెక్కులను టీడీపీ నేతల ఆధ్వర్యంలో కూటమి నేతలు శనివారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కుంచనపల్లికి చెందిన బొడ్డు ప్రసారావుకు రూ.30350లు, మందపాటి సుబ్రహ్మణ్యంకు రూ.38524లు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

దుగ్గిరాల, (ఆంధ్రజ్యోతి): మండలంలో తుమ్మపూడిలో అనారోగ్యం పాలైన కామినేని శ్రీకాంత్‌కు వైద్యఖర్చుల కోసం రూ.50,250, రేవేంద్రపాడుకు చెందిన గద్దె సీతామహాలక్ష్మికి రూ.66,375లు, శృంగారపాటి సాంబకు రూ.20వేల నగదు చెక్కును మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, శ్రీనివాసరావులు అందజేశారు.

వంద పడకల ఆస్పత్రికి త్వరలో శంకుస్థాపన

మంగళగిరి సిటీ, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మంగళగిరిలో వంద పడకల సమగ్ర ఆస్పత్రి నిర్మాణానికి ఏప్రిల్ మొదటి వారంలో శంకుస్థాపన జరిగే అవకాశం ఉందని ప్రజారోగ్య వేదిక, వంద పడకల సమగ్ర ఆస్పత్రి సాధన కమిటీ సభ్యులు తెలిపారు. మంగళగిరి ద్వారానగర్‌లోని ఎస్ఎల్ఎం చైతన్య స్కూల్ ఆవరణలో శనివారం సాయంత్రం జరిగిన విస్తృత సమావేశంలో ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించిన అనేక విషయాలపై చర్చించారు. చినకాకాని గ్రామంలోని యార్లగడ్డ వెంకన్నచౌదరి కేన్సర్ ఆస్పత్రి స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ ఆస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల భాగస్వామ్యంతో ఎన్నో సంవత్సరాలపాటు చేసిన పోరాట ఫలితంగా మంత్రి నారా లోకేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వంద పడకల ఆస్పత్రి నిర్మాణం జరుగుతుండడం హర్షణీయమన్నారు. ఈ సమావేశంలో ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్, కమిటీ కన్వీనరు డాక్టర్ వంశీకృష్ణ, కోకన్వీనర్ నన్నపనేని నాగేశ్వరరావు, సభ్యులు గంజి చిరంజీవి, ఎ.జయరాజు, ఎస్.బాలకృష్ణ, రాఘవులు, చెంగయ్య, ఎం నాగేశ్వరరావు, పీ బాలకృష్ణ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ చాంపియన్ ఎన్నారై కళాశాల

మంగళగిరిసిటీ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో జరిగిన 26వ అంతర్ కళాశాలల క్రీడోత్సవాల్లో చినకాకాని ఎన్నారై వైద్య కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. పురుషుల బాస్కెట్‌బాల్ పోటీల్లో ఓవరాల్ చాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ జట్టు సభ్యులను ఎన్నారై కళాశాల అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్‌రావు శనివారం అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఎన్నారై డీన్ డాక్టర్ లక్ష్మీ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రబోధ్, డిప్యూటీ



వైద్య విద్యార్థులను అభినందిస్తున్న ఎన్నారై అడ్మినిస్ట్రేటర్ విష్ణువర్ధన్‌రావు

మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి

● ఎన్ఆర్ఐ ప్రిన్సిపాల్ శ్రీనివాస్

మేడికొండూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి నీరు ఎంతో అవసరం, నీరు లేని ప్రపంచం ఊహించుకోవడం కష్టమని ఎన్ఆర్ఐ కళాశాల ప్రిన్సిపాల్ కోట శ్రీనివాస్ తెలిపారు. మేడికొండూరు సమీపంలోని ఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడారు. మంచి నీటి వనరుల సుస్థిర నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం మార్చి 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు. 1993లో ఐక్యరాజ్యసమితి స్థాపించిన నాటి నుంచి నీటి దినోత్సవం ఏర్పాటు చేసి ప్రపంచానికి అవగాహన కలిగించడాన్ని ప్రారంభించిందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడం నీటి కాలుష్యాన్ని తగ్గించడం వంటి నీటి సంరక్షణ విషయాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరారు . ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులకు నీటి సంరక్షణపై వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఈడి తిలక్ బాబు, ఏవో బండారు సీతారామయ్య, వివిధ శాఖల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహనే ముఖ్యం

● డీఎల్‌పీవో శ్రీనివాసరావు

ప్రత్తిపాడు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్యక్రమానికి సంబంధించి తడి పొడి చెత్తలను వేరు చేసి అందజేసే విషయంలో ప్రజల్లో అవగాహనే ముఖ్యమని గుంటూరు డీఎల్‌పీవో శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని తుమ్మలపాలెంని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డులో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా శనివారం కాకుమాను మండలానికి సంబంధించి క్లాప్ మిత్రాలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. తొలుత మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో తుమ్మల పాలెం సర్పంచ్, కాకుమాను ఎంపీడీవో, ఈవోపీఆర్డీలు పంచాయతీ కార్యదర్శి తదిరులు పాల్గొన్నారు.


తొలిసారిగా.. బెంటాల్ డీ బ్రాంచింగ్ శస్త్రచికిత్స

● రోగికి కృత్రిమ గుండె కవాటాల అమరిక

గుంటూరు మెడికల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): గుండెకు రక్త సరఫరా చేసే ప్రధాన రక్తనాళం బృహద్ధమనిపై ఏర్పడిన ఎన్యురిజమ్‌తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న హృద్రోగికి అరుదైన బెంటాల్ డీ బ్రాంచింగ్ సర్జరీతో వైద్యులు ప్రాణాలు కాపాడారు. వివరాల్లోకి వెడితే.. ప్రత్తిపాడుకు చెందిన సురేష్ (34) ఇటీవల ఛాతి నొప్పితో కళ్లు తిరిగి పడిపోయాడు. గుండె ప్రధాన రక్తనాళంపై ఎన్యురిజమ్(బుడగ) ఏర్పడినట్లు గుర్తించి శస్త్రచికిత్సకు స్థానిక వైద్యులు సిఫార్సు చేశారు. గుంటూరులో ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ ఐ మారుతీప్రసాద్‌ను కలవగా, మార్చి ఒకటిన సురేష్‌కు అరుదైన బెంటాల్ డీ బ్రాంచింగ్ సర్జరీ విజయవంతంగా చేశారు. ఎన్యురిజమ్ ఉన్న రక్తనాళం స్థానంలో కృత్రిమ గుండె కవాటం 'అయోర్టిక్ ఎండోవ్యాస్క్యులర్ స్టెంట్ గ్రాఫ్ట్' (టీవర్) వేశారు. సర్క్యులేటరీ అరెస్ట్ నివారించేందుకు తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా..టోటల్ ఎండోవ్యాస్క్యులర్ పద్ధతిలో ఆపరేషన్ జరిపినట్లు డాక్టర్ మారుతీప్రసాద్ తెలిపారు. రోగి కోలుకోవడంతో శనివారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు.

కేఎల్‌యూలో సినీఫీలియా 2025 పోస్టర్ విడుదల

తాడేపల్లి (వడ్డేశ్వరం), మార్చి 22 (ఆంధ్రజ్యోతి): చలనచిత్ర నిర్మాణ కళను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఔత్సాహిక చిత్ర నిర్మాతలకు వేదికను అందించేందుకు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి లలితకళల ఆధ్వర్యంలో సినీ ఫీలియా 2025 అనే పేరుతో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ అధికారిక పోస్టర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా కేఎల్‌యూ వీసీ సారధివర్మ మాట్లాడుతూ జాతీయ లఘు చిత్ర పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించడానికి సృజనాత్మకతతో కూడిన చిత్ర పరిశ్రమ నిపుణులు యువ చిత్ర నిర్మాతలను ఒక చోట చేర్చే గొప్ప ఉత్సవమన్నారు. ఈ ఉత్సవంలో షార్ట్ ఫిల్మ్ స్క్రీనింగ్



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కేఎల్‌యూ వీసీ తదితరులు

లు ఇంటరాక్టివ్ సెషన్లు, పలు రకాల పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో లలిత కళల విభాగాధిపతి వై సుబాష్, వీసీ సారధివర్మ, ప్రోవీసీలు రాజశేఖర్, ప్రసాద్, వెంకట్రామ్, రిజిస్ట్రార్ కే సుబ్బారావు, ఎంహెచ్ఎస్ అంతర్జాతీయ సంబంధాల డీన్ ఎం కిషోర్‌బాబు, విద్యార్థుల ప్రోగ్రెషన్, స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ ఏ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా చైతన్య యాత్రలు

మంగళగిరి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వీసం జవహర్‌లాల్ తెలిపారు. మంగళగిరి పట్టణం రత్నాలచెరువు పరిధిలోని 21, 22 వార్డుల్లో శనివారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర జరిగింది. స్థానికులు తమ సమస్యలను సీపీఎం నేతల దృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించువడం లేదని వాపోయారు. జవహర్‌లాల్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యలన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళతామని, ఆయా సమస్యలపై ఈ నెల 25వ తేదీన ధర్నా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు చెంగయ్య, బాలాజీ, పిల్లలమర్రి బాలకృష్ణ, ఎం.చంద్రారావు, జే.శివభావన్నారాయణ, గోలి దుర్గాప్రసాద్, ఈ.కాటమరాజు తదితరులు పాల్గొన్నారు.



రత్నాలచెరువులో పర్యటించిన సీపీఎం నేతల బృందం

దుగ్గిరాల, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మంచికలపూడిలో ప్రజాచైతన్యయాత్ర శనివారం నిర్వహించారు. గ్రామంలో ఇళ్లులేని పేదలకు రెండు కిలోమీటర్ల దూరంలో నివాసయోగ్యంకాని పొలాల మధ్య స్థలాలను కేటాయించిందని నేటివరకూ ఇళ్లుకట్టుకోలేక పోయామని గ్రామస్థులు సీపీఎం నాయకులకు మొరపెట్టుకున్నారు. ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ అందకపోవడంతో ప్రైవేటు కళాశాలల్లో చదివే విద్యార్థులను యాజమాన్యాలు నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని నాయకులకు వివరించారు.

ఎస్సీల అభ్యున్నతికి రూ.341కోట్లు విడుదల

● డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

తాడేపల్లి టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఎస్సీల అభ్యున్నతికి రూ.341 కోట్లు విడుదలైనట్టు రాష్ట్ర మాదిగ వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి తెలిపారు. శనివారం బైపాస్ రోడ్డులోని సంస్థ కార్యాలయంలో ఈడీ దుర్గాభవానితో కలిసి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎస్సీల అభ్యున్నతికి ఏమి చేయలేదని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం



మందా కృష్ణమాదిగకు స్వాగతం పలుకుతున్న ఉండవల్లి శ్రీదేవి

ఎస్సీల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. కాగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ శనివారం తాడేపల్లిలోని సంస్థ కార్యాలయానికి విచ్చేయగా శ్రీదేవి ఘనంగా స్వాగతం పలికారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడానికి కృష్ణ చేసిన కృషి అమోఘమని ఆమె కొనియాడారు.

ఎయిమ్స్‌లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల నిరసన



నిరసన తెలియజేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

మంగళగిరి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రిలో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు శనివారం నిరసన తెలియజేశారు. కొత్తగా వచ్చిన కాంట్రాక్టు సంస్థ ఉద్యోగులపై అనుచితంగా ప్రవర్తిస్తుందని, మూడు నెలలుగా వేతనాల గురించి పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెమ్మసానికి వెంగళాయపాలెంలో ఘన స్వాగతం

గుంటూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి కార్ బైక్ రేసు లక్కీ డ్రా కార్యక్రమంలో పాల్గొనేందుకు తొలిసారిగా గుంటూరు పశ్చిమ మండలంలోని వెంగళాయపాలెం గ్రామానికి వచ్చిన కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఘనస్వాగతం లభించింది. టీడీపీ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు నేతృత్వంలో వెంగళాయపాలెం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారి వద్ద నుంచి ఆయన్ని ర్యాలీగా తీసుకొచ్చారు.

1998 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

మంగళగిరి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం తప్పిదాల వలన నష్టపోయిన 1998 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డీఎస్సీ అభ్యర్థుల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 1998 డీఎస్సీలో ఓబీసీలకు 50 మార్కులు, బీసీలకు 45, ఎస్సీలకు 40 మార్కులను కటాఫ్‌గా నిర్ణయించి ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని, ఆయా కేటగిరీల్లో తగినంత మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు అర్హత సాధించలేకపోవడం వల్ల 5 మార్కులు తగ్గించి ఇంటర్వ్యూలకు పిలిచారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం 2023 ఏప్రిల్‌లో ఓపెన్ మెరిట్ ప్రాతిపదికగా 1998 డీఎస్సీ అభ్యర్థులకు ఎంటీఎస్ పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వడం వల్ల కడప, కర్నూలు, గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలకు చెందిన బీసీ, ఎస్సీ, దివ్యాంగ, మహిళ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పారు. ఆయా కేటగిరీల్లో మెరిట్ ప్రాతిపదికన పోస్టులు ఇవ్వకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా ఉద్యోగాలు ఇవ్వడం వల్ల 8 జిల్లాల్లోని రెండు వేల కుటుంబాలకు అన్యాయం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి నష్టపోయిన డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఓబీసీ జాతీయ అధ్యక్షుడు వరప్రసాద్, అసోసియేషన్ సభ్యులు జగ్గయ్య, సుహాసిని, భైరవకోన శ్రీనివాసులు, మీరావలి, చంద్రయ్య, గోవిందరావు, మధుసూదనరావు, జయరామయ్య, కేజేఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా శివరామకృష్ణప్రసాద్



శివరామకృష్ణ ప్రసాద్

తెనాలి అర్బన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ తెనాలి చాప్టర్ అధ్యక్షుడిగా జెట్టి శివరామకృష్ణప్రసాద్‌ను నియమించారు. ఆయనను ఈ పదవికి ఎంపిక చేస్తూ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కుసుమకుమార్ శనివారం ఉత్తర్వులు ఇచ్చారు. పట్టణంలో మహాప్రస్థాన సేవా సమితి ప్రధాన కార్యదర్శిగా, రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఆయన సేవలు అందించారు. ఈ పదవిలో ఫెడరేషన్ సంక్షేమానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఇవి తాగునీరా.. నీటి శుద్ధి ఇంతేనా?

- తాగునీటి పథకాన్ని తనిఖీ చేసిన మంత్రి మనోహర్
- అధికారులపై తీవ్ర ఆగ్రహం
- పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరిక



మంచినీటి ప్లాంట్‌ను పరిశీలిస్తున్న మంత్రి మనోహర్, పక్కన అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ జగనాథ్, కమిషనర్ శేషన్న తదితరులు

తెనాలి మారీసుపేట, మార్చి 22(ఆంధ్రజ్యోతి): వీటిని తాగు నీరంటారా? నీరు శుద్ధి చేయటమంటే ఇంతేనా!... అసలు ప్లాంట్ నిర్వహణేది? రోజూ నీటిని పరీక్షించకుండానే పంపుతున్నారా? మరీ ఇంత దారుణమైతే ఎలా? వారు ఎలా తాగుతారనుకుంటున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. రూ.100 కోట్లతో ప్రజలకోసమని తాగు నీటి పథకాన్ని తీసుకొస్తే దాన్ని విలువ లేకుండా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెనాలిలోని తాగునీటి పథకాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఫిల్టర్ బెడ్‌లు పాకుడుపట్టి, లోపల టైల్స్ పగిలిపోయి దారుణంగా ఉండటంతో అసహనం వ్యక్తం చేశారు. వీటిలోనే నీటిని శుద్ధి చేస్తున్నారా! ఇవి తాగితే శురక్షితమేనా అని కమిషనర్ శేషన్న, ప్రజారోగ్యశాఖ అధికారులను ప్రశ్నించారు. నీటిని పరీక్షించాల్సిన ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవటం, రికార్డుల్లో మాత్రం అన్ని టెస్టులు చేస్తున్నట్టు, వాటి నాణ్యతా ప్రమాణాలు బాగున్నట్టు నమోదు చేయటంతో అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజారోగ్యశాఖ అధికారులు తనిఖీ చేసికానీ, పరిశీలించిగానీ ఎన్ని రోజులయిందని ప్రశ్నించారు. ఎవరూ సమాధానం చెప్పకపోవటం, ఒకరిద్దరు అధికారులు ఇటీవలే వచ్చామని చెప్పటంతో అసహనాన్ని వ్యక్తం చేశారు. మీరు రాకుండా, టెక్నీషియన్ లేకుండా, కిందిస్థాయి సిబ్బందిపై వదిలేసి ప్రజల ఆరోగ్యాన్ని ఏమి చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. టెక్నీషియన్ కొత్త పరికరాలు కొనేందుకు వెళ్లాడని, సాయంత్రం వస్తాడని చెప్పటంతో మొత్తం నిర్వహణ అస్థవ్యస్తంగా ఉందని, దీనిని మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్తు బిల్లులు రూ.25 లక్షలు రావటంపై విస్తుపోయారు. అంత బిల్లు ఎందుకు వస్తుందని ఆరా తీశారు. మోటార్లు పాడయిపోయి ఉండటం, ప్రమాణాల ప్రకారం ఏబీ లేకపోవటంతో విద్యుత్తు ఆగ్రహం చెందారు. ఇంతటి ప్రజాధనం వృథా చేస్తున్నందుకు ఎవరు జవాబుదారీ వహిస్తారంటూ మండిపడ్డారు. మే 15వ తేదీ వరకు సమయం ఇస్తున్నానని, మొత్తం శుభ్రంగా ఉండాలని, మోటార్లన్నీ కండిషన్‌లో ఉండాలని, ఎక్కడా అపరిశుభ్రత కనిపించటానికి వీలు లేదని, ఇకపై ఇంత నిర్లక్ష్యంగా ఉంటే అందరిపైనా వేటు పడుతుందని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శిక్షణలో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వాప్నిల్ జగన్నాథ్, కమిషనర్ శేషన్న, ఇతర మున్సిపల్ అధికారులు ఉన్నారు.

ప్రతి సమస్య త్వరితగతిన పరిష్కారం

- మంత్రి మనోహర్



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి మనోహర్

తెనాలి రూరల్, మార్చి22(ఆంధ్రజ్యోతి): ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. శనివారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంత్రి మనోహర్ నియోజవర్గంలోని పలువురు ప్రజల నుండి అర్జీలు అందుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేషన్, పింఛన్, నివేశన స్థలాలు వంటి పలు సమస్యలను మంత్రి మనోహర్ దృష్టికి తీసుకురాగా త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

అధికారులతో మనోహర్ సమావేశం

పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్లమనోహర్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపనులు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజల నుండి వస్తున్న వినతులు, వాటి పరిష్కారం వంటివాటిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా బాధ్యతగా మెలగాలని సూచించారు. సమస్యలతో కార్యాలయాలకు వచ్చిన వారికి తగిన గౌరవం ఇస్తూ త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు. పలుశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్డుదారులు బయోమెట్రిక్ నమోదు చేయించుకోండి

- తహసీల్దార్ గోపాలకృష్ణ

తెనాలి రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా రేషన్ డీలర్లను సంప్రదించి బయోమెట్రిక్ నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ చెప్పారు. శనివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రేషన్ కార్డుల లబ్ధిదారులు పౌరసరఫరాలశాఖ నిబంధనలను అనుసరించి ఆయా గ్రామాల్లోని డీలర్లను, వీఆర్వోలను సంప్రదించి బయోమెట్రిక్ నమోదు చేయించుకోవాలన్నారు. డీలర్లు తప్పనిసరిగా కార్డుదారులకు అందుబాటులో ఉండి నెలాఖరులోపు ఈ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు.

లక్ష్మీనరసింహాచార్యులుకు ఆగమ ధ్యుమని బిరుదు



లక్ష్మీనరసింహాచార్యులు

తెనాలి అర్బన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రామలింగేశ్వరపేటలో నివసిస్తున్న వైఖానస ఆగమ పండితుడు దీవి లక్ష్మీనరసింహాచార్యులును ఆగమ ధ్యుమని బిరుదుకు ఎంపికచేశారు. తిరుపతికి చెందిన రాష్ట్రీయ విద్యాసంస్థ పీఠం ఈ నెల 25న నిర్వహించే వార్షికోత్సవ సభలో ఆయనకు ఈ బిరుదు ప్రదానం చేయనున్నారు. ఆయన పాండిత్యగరిమను గుర్తించిన విద్యాపీఠం ఈ బిరుదు తో సత్కరించనుంది. వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేసిన ఆయన అమెరికాలో టెక్సాస్ రాష్ట్రంలోని సాన్‌అంటోనియాలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ ప్రధాన అర్చకుడిగా పని చేశారు. దేవదాయశాఖ నిర్వహించే ఆగమ పరీక్ష అధికారిగా పలుమార్లు వ్యవహరించారు. వైఖానస ఆగమ ప్రచారాన్ని పలు దేశాల్లో నిర్వహించారు. భాగవత సప్తాహాలు, సుందరకాండ పారాయణ ప్రచారం విస్తృతంగా చేశారు. 1990లో అమెరికా ధార్మిక సంస్థల నుంచి ఆగమ బ్రహ్మ బిరుదు అందుకున్నారు. వైఖానస సంఘాల అభివృద్ధికి కృషి చేశారు.

వైసీపీని వీడి జనసేనలోకి..

తెనాలి రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని తేలప్రోలు గ్రామానికి చెందిన 15 మంది వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడి జనసేన పార్టీలోకి చేరారు. శనివారం గ్రామంలో వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఇస్మాయిల్‌బేగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వారందరినీ సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎన్నారై కళాశాలలో విద్యార్థుల సందడి



ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులతో ఎన్నారై కళాశాల యాజమాన్యం తదితరులు

తెనాలి, మారీసుపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఎన్నారై కళాశాలలో విద్యార్థులు ఆటపాటలలో సందడి వాతావరణంలో స్టూడెంట్స్ ఫిస్టా - 2025ను రెండవ రోజు కూడా ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాజీ చౌక్‌లో ఎన్నారై డిగ్రీ కళాశాలలో శనివారం డిగ్రీ విద్యార్థులు స్టూడెంట్స్ ఫిస్టా - 25 ఫంక్షన్‌లో డ్యాన్సులు, ఆట పాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా కళాశాల సీఈవో ఉమామహేశ్వరావు మాట్లాడుతూ ఎన్నారై కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు పొందేలా శిక్షణ ఇస్తుందన్నారు. అందులో ఈ ఏడాది డిగ్రీ పూర్తిచేసుకున్న పలువురు విద్యార్థులకు వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు లంభించేలా క్యాంపస్ సెలక్షన్స్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కూడా కళాశాల ద్వారా పొందడం పట్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం లాజరుబాబు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎస్ శివన్నారాయణ, కె కృష్ణారెడ్డి, స్కూల్స్ డీన్ వాసిరెడ్డి కిషోర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ జెండాదిమ్మెను ఆవిష్కరించిన ఆలపాటి

తెనాలి రూరల్, మార్చి22(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 22వ వార్డులో ఆ వార్డు మాజీ కౌన్సిలర్ దివంగత షేక్ ఫాతిమా జ్ఞాపకార్థం ఆ వార్డు టీడీపీ నాయకులు ఏర్పాటుచేసిన పార్టీ జెండా దిమ్మను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగాహాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆలపాటి

తెనాలి రూరల్, మార్చి22(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 22వ వార్డులో షేక్ ఫాతిమా జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం మైనార్టీ సోదరులకు విందు వడ్డించారు.



ట్రోఫీ అందజేస్తున్న డీఎస్పీ జనార్ధనరావు

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

- డీఎస్పీ జనార్ధనరావు

తెనాలి అర్బన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని డీఎస్పీ జనార్ధనరావు పేర్కొన్నారు. కామాక్షి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ శనివారం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్ణకార వృత్తి చేసుకుంటూ యువతను ప్రోత్సహించేందుకు టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యతో పాటు ఆసక్తి ఉన్న రంగంలో రాణించేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. విన్నర్స్‌గా నిలిచిన రాయల్ ఛాలెంజ్ టీమ్‌కు రూ.10 వేలు నగదు, ట్రోఫీ, రన్నర్స్ టీమ్‌కు రూ.5 వేలు నగదు, ట్రోఫీ అందజేశారు. సంఘ సభ్యులకు ఐడెంటిటీ కార్డులు అందజేశారు. సంఘ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ నాసర్ అహ్మద్, మునగాల శ్రీనివాస్, తాడేపల్లి మహేష్, షేక్ మొహిద్దీన్, కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తులు, మహ్మద్ ఖుద్దూస్, జిలానీ ఖాన్, ఫజల్‌ఖాన్ పాల్గొన్నారు.

శ్రీగోపయ్య సమేత శ్రీలక్ష్మి తిరుపతమ్మ సన్నిధిలో మంత్రి మనోహర్

తెనాలి రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నాజరుపేటలో కొలువుదీరి ఉన్న శ్రీగోపయ్య సమేత శ్రీ లక్ష్మితిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్లను పురస్కరించుకుని మంత్రి మనోహర్ శనివారం ఆలయానికి విచ్చేసి స్వామి వార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి మనోహర్‌ను నిర్వాహక సభ్యులు స్వాగతం పలికి స్వామివార్ల దర్శనం అనంతరం పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. వివిధ వేషధారణలతో కళాకారులు చేస్తున్న ప్రదర్శనలను ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కండెలు కొన్న మంత్రిమనోహర్

తెనాలి రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పట్టణంలో వివిధ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు పర్యటిస్తున్న మంత్రి మనోహర్ మొక్కజొన్న కండెలు కాల్చి అమ్ముకుని జీవనం సాగిస్తున్న ఓ చిరు వ్యాపారి వద్దకు స్వయంగా వెళ్లారు. ఆమె యోగక్షేమాలు విచారించి కండెల వ్యాపారంతో జీవనం ఎలా సాగుతుందని ఆరా తీశారు. అనంతరం ఆమె వద్ద కండెలు కొనుగోలు చేశారు. పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

దేశరక్షణ బాధ్యత సైనికులదే..

పొన్నూరు టౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): దేశానికి రక్షణ కవచంలా ఉంటూ నిజమైన సేవ చేస్తున్న సైనికులను సన్మానించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ ఉప్పల సుకుమార్‌బాబు అన్నారు. పట్టణంలోని వివేక స్కూల్‌లో శనివారం సోల్జర్స్ డే, పేరెంట్స్ డే నిర్వహించారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తండ్రులు, దేశ సేవలో ఉన్న సైనికులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. జాతీయ పతాకానికి వందన సమర్పణ చేసి దేశ రక్షణలో అసువులు బాసిన సైనికులకు నివాళులర్పించారు. సైనికులుగా పనిచేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించి వారి గొప్పతనాన్ని చిన్నారులకు తెలియజేశారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని సైనిక తల్లిదండ్రులు అన్నారు. అనంతరం విద్యార్థులతో ఎస్‌వోఎఫ్ వలంపియాడ్ అకడమిక్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, షబీనా, రాధిక, లక్ష్మీ, సైనికుల తండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రాధిక

కొల్లిపర, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ కార్మికులు పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సర్పంచ్ పిల్లి రాధిక అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి అలకనంద అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ గ్రామంలో చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. పారిశుధ్య కార్మికులు బాధ్యతగా పనిచేసి ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు కూడా పంచాయతీ కార్మికులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలు ప్రతి నెలా సమావేశం జరపాలి

- డీఆర్‌డీఏ ఏపీఎం రమాదేవి

కొల్లిపర, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా మహిళలు ప్రతి నెల సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం మంచిదని డీఆర్‌డీఏ ఏపీఎం రమాదేవి అన్నారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో యానిమేటర్లకు, పొదుపు సంఘాల సభ్యులకు ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పొదుపు సంఘాల సభ్యులకు బ్యాంకు రుణాలపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు పొదుపు ఎక్కువ చేసుకుంటే ఎక్కువ రుణాలు పొందటానికి వీలుకలుగుతుందన్నారు. మండలంలో ఇప్పటి వరకు బ్యాంకుల ద్వారా 729 గ్రూపులకు 42 కోట్ల 64లక్షల రూపాయల రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. స్త్రీనిధి ద్వారా కూడా 266 గ్రూపులకు 5కోట్ల 14లక్షల రూపాయలను ఇచ్చినట్లు తెలిపారు. డ్వాక్రా గ్రూపు సభ్యులు స్త్రీనిధిలో కూడా పొదుపు చేసుకోవాలన్నారు. సమావేశంలో సీసీలు విజయకుమార్, మధు, పూర్ణయ్య, ఎమ్ఎస్ఏ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సలహాతో మందులు వాడుకోవాలి

- మండల వైద్యాధికారి సుమంత్

కొల్లిపర, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాలు, సూచనల మేరకు మందులు వాడుకోవాలని మండల వైద్యాధికారి సుమంత్ అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపరలో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించారు. వైద్యాధికారులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతినెల వైద్యపరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న క్యాంపులను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఎఫ్‌పీసీ క్యాంపులో మంచంలో ఉన్న వారికి కూడా ఇంటికి వెళ్ళి వైద్యసదుపాయం కల్పించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ కల్యాణి, ఏఎన్ఎమ్ మణిమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, డీఈవో బొమ్ము కోటిరెడ్డి, ఆషా కార్యకర్తలు ప్రేమకుమారి, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఫాంపాండ్ల నిర్మాణంతో భూగర్భ జలాల పెంపు

పొన్నూరుటౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): పంట పొలాల్లో ఫాం పాండ్‌ల నిర్మాణంతో వర్షపు నీటిని నిలువ చేసుకుని భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని టీడీపీ పార్లమెంట్ రైతు విభాగం కార్యదర్శి బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని మాచవరం గ్రామంలో శనివారం జాతీయ జలదినోత్సవాన్ని ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంట పొలంలో ఫాం పాండ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఉపాధి పథకం అధికారులు పంట భూములలో ఫాంపాండ్‌ల నిర్మాణం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. పంట భూములలో ఉచితంగా ఫాం పాండ్‌లను నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, కోపాటి వెంకట్రావు, రామకృష్ణ, చలశెట్టి సీతారామయ్య, ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు, ఉపాధి పథకం అధికారులు పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణకు బిన్, బ్యాగ్ విధానం పాటించాలి

- జిల్లా పంచాయతీ అధికారి నాగసాయిపవన్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి నాగసాయికుమార్

పొన్నూరు టౌన్(చేబ్రోలు), మార్చి 22(ఆంధ్రజ్యోతి): వ్యర్థాల నిర్వహణకు గృహాల వద్ద బిన్, బ్యాగ్ విధానం పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి నాగ సాయికుమార్ అన్నారు. చేబ్రోలు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ వద్ద శనివారం వ్యర్థాల నిర్వహణపై జిల్లాలోని పలు మండలాలకు చెందిన పంచాయతీ సిబ్బందికి శిక్షణా తరగతులు జరిగాయి. ముఖ్య అతిథిగా నాగసాయికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో గృహాలు, దుకాణాలు, పరిశ్రమల నుండి సేకరించే చెత్తను బిన్, బ్యాగ్ విధానంలో సేకరించాలన్నారు. తడిచెత్తను బిన్‌లలో ఘనవ్యర్థాలను బ్యాగ్‌ల ద్వారా వారానికి ఒక్కసారి సేకరించాలన్నారు. అలాగే ఈ వ్యర్థాలను విక్రయించి గ్రామాల్లో పంచాయతీలకు ఆదాయం సృష్టించడం, పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుకు చేయాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. 38 గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీపీఆర్సీ కె.అనురాధ, ఎంపీడీవో కె. లలిత, ఈవోపీఆర్డీ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

బాజీబాబా దర్గాను దర్శించిన హైకోర్టు జడ్జి



పెదకాకాని బాజీ బాబా దర్గాలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విద్యావతి

పెదకాకాని, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పెదకాకానిలోని బాజీబాబా దర్గాను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విద్యావతి శనివారం దర్శించుకున్నారు. ఆమెకు దర్గా ఆచారం ప్రకారం ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. బాబా వారి వస్త్రాలను నిర్వాహకులు బహూకరించారు.

29న స్వరలయ ఉగాది పురస్కారాలు



మన పండుగల పుస్తకాలను ఆవిష్కరిస్తున్న వేదిక సభ్యులు

తెనాలి అర్బన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ సంగీత సాహిత్య సంస్థ స్వరలయ వేదిక ఉగాది పురస్కారాల ప్రదానం ఈ నెల 29న జరుగుతుందని వ్యవస్థాపక అధ్యక్షుడు సాయి లక్కరాజు తెలిపారు. మన పండుగల పుస్తకాలను శనివారం విడుదల చేశారు. బోసురోడ్డులోని శ్రీవాసవీ ఆలయంలో నిర్వహించే కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ఈదర వెంకటపూర్ణచంద్, షేక్ తిరుమలాబీ, కొండపి వసుంధర, దాసరి విజయలక్ష్మి, వసంతదుర్గలకు పురస్కారం ప్రదానం చేస్తామన్నారు. రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. పండుగల విశిష్టత వివరించే పుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు. సుబ్రహ్మణ్యేశ్వరరావు, తిరుమలరావు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీశైల భక్త సేవా సమితి సేవలు అభినందనీయం

తెనాలి అర్బన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల భక్త సేవా సమితి అందిస్తున్న సేవలు అభినందనీయమని డీఎస్పీ జనార్ధనరావు పేర్కొన్నారు. సమితి ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాల వాహనానికి శనివారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలానికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కాలినడకన వచ్చే భక్తుల కోసం సమితి ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు మజ్జిగ, మంచినీరు, ప్రసాదం అందించే కార్యక్రమాలు చేపట్టారు. వీటిని తీసుకు వెళుతున్న లారీకి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ప్రతి ఏటా శివరాత్రి భక్తులకు ఉచిత ప్రసాదాలు, మంచినీరు, మజ్జిగ, వైద్యం అందిస్తున్న సమితి సభ్యులను అభినందించారు. ఆళ్ల వెంకటసుబ్బయ్య, బ్రహ్మానందగుప్తా, పూర్ణచంద్రరావు, వేణుగోపాల్, శివరామకృష్ణ, రవీంద్ర పాల్గొన్నారు.



వాహనాలకు జెండా ఊపుతున్న డీఎస్పీ జనార్ధనరావు

బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా

- పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు



బీజేపీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావును సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

పొన్నూరు టౌన్, మార్చి22(ఆంధ్రజ్యోతి): గ్రామ, వార్డు స్థాయినుండి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కలిసికట్టుగా పనిచేద్దామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. శనివారం పొన్నూరు పట్టణంలో బీజేపీ పట్టణ పదాధికారులు, పోలింగ్‌బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ప్రముఖులతో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతిరావు బీజేపీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గ్రామ స్థాయిలో వివరించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. తొలుత తిరుపతిరావును పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గోవాడ చలపతిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమార్‌గౌడ్, వైవీ సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు కలపాల శ్రీనివాసరావు, కొత్తూరు వెంకటసుబ్బారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆరె వెంకట్రావు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.